
మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 43 వెల - రూ 5:00
Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## కాళేశ్వరంపై అధికారులతో జస్టిస్ చంద్రఘోష్ సమీక్ష

**అవకతవకలపై పలు విషయాల్లో ఆరా - అవసరమైతే కెసిఆర్‌తోనూ విచారిస్తామని వెల్లడి**



**హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇరిగేషన్ అధికారులతో జ్యూడిషియల్ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రఘోష్ సమావేశం అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు భద్రత, పిల్లర్ల కుంగుబాటుపై జసిస్ట్ చంద్రఘోష్, ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. అవసరమైతే మాజీ సీఎం కేసీఆర్ ను పిలిచి మాకు కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటామన్నారు. రెండు మూడు రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పేపర్ ప్రకటన ఇచ్చి ప్రజల అభిప్రాయ సేకరణ చేస్తామన్నారు.

# రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర

- అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారు
- వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే..
- బీజేపీకి ఓటు వేస్తే హక్కును కాలరాసుకున్నట్టే
- జిఎస్టీతో ప్రజలపై మోయలేని భారం
- బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్
- గాంధీభవన్‌లో ఆవిష్కరించిన సిఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని పిసిసి చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారని అన్నారు. పదేండ్ల బీజేపీ పాలనపై గాంధీభవన్‌లో ప్రజాచార్జ్ షీట్‌ను రేవంత్ రెడ్డి విడుదల చేశారు. బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్‌ని కాంగ్రెస్ ఆవిష్కరించింది. పదేళ్ల మోసం- వందేళ్ల విధ్వంసం అంటూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి.. ఈ ఎన్నికలు రెఫరెండం.. అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి దీపాదాస్ మున్షీ, మంత్రులు కోమటిరెడ్డి, భట్టి ,పొన్నం పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. రిజర్వేషన్లు ఉండాలా.. వద్దా అనే దానికి ఈ లోక్‌సభ ఎన్నికలు రెఫరెండం అని అన్నారు. బీజేపీ ఒక్క సీటు గెలిచినా రిజర్వేషన్ల హక్కులను కాలరాస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను కొనసాగిస్తామన్నారు. రిజర్వేషన్లు ఉండాలనేవాళ్ళు కాంగ్రెస్ కి, మిగతా 3లో..



## జేఈఈ మెయిన్ 2024 ఫలితాల్లో తెలుగోళ్ల సత్తా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** జేఈఈ మెయిన్ 2024 సెషన్-2 ఫలితాలు విడుదలయ్యాయి. పరీక్షకు హాజరైన విద్యార్థులు తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ, సెక్యూరిటీ పిన్ ఎంటర్ చేసి అధికారిక వెబ్‌సైట్ నుంచి స్కోర్ కార్డ్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దాదాపు 12.57 లక్షల మంది అభ్యర్థులకు 319 నగరాల్లో ఏప్రిల్ 4 నుంచి 12 వరకు ఈ పరీక్షలు జరిగాయి. దేశవ్యాప్తంగా 56 మంది 100 పర్సంటైల్ స్కోరు సాధించారు. వీరిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులే 22 మంది దాకా ఉన్నారు. తెలంగాణ నుంచి 15 మంది, ఏపీ నుంచి ఏడుగురు విద్యార్థులు వంద పర్సెంటైల్ సాధించారు. గతేడాది 43 మంది అభ్యర్థులు వంద పర్సెంటైల్ సాధించారు. ఏప్రిల్ 22న జేఈఈ మెయిన్ తుది ఆన్సర్ కీ విడుదల చేసిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, ప్రకటన తేదీ కంటే ఒక రోజు మిగతా 2లో..

## ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ నోటీసులు?**



**హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకున్నది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. ఇప్పటికే ఆయనపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీచేసిన విషయం తెలిసిందే. మిగతా 2లో..

## రఫాలో హమాస్ బలగాలపై దాడికి సన్నద్ధం

**పాలస్తీనా పౌరులను తరలించేందుకు సైన్యం ఏర్పాట్లు**

2లో..

## ముగిసిన నామినేషన్ల స్వీకరణ

**- రాష్ట్ర వ్యాప్తంగా 547 నామినేషన్లు దాఖలు**



**హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ఈరోజు ఉదయం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంట్ స్థానాలకు మిగతా 2లో..

## మరోమారు ప్రధానిగా మోడీ రావాలి

- తెలంగాణలో 12 సీట్లు గెలవాల్సిందే
- అవినీతిలో కూరుకు పోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్
- రఘునందన్‌కు మద్దతుగా సిద్దిపేట సభలో అమిత్ షా




**సిద్దిపేట, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు మరో పక్షం రోజుల సమయమే ఉండడంతో బీజేపీ అగ్ర నాయకత్వం తెలంగాణపై దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ బహిరంగ సభలు, రోడ్డు షోలు, వీధి సమావేశాలు, ఇంటింటి ప్రచారం ఉధృతం చేసింది. ఆయా సభలు, రోడ్డు షోల్లో పాల్గొనేందుకు బీజేపీ అగ్ర నాయకత్వం తరలివస్తోంది. మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా సిద్దిపేట లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మరోసారి నరేంద్ర మోదీని ప్రధానిని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. 400కు పైగా స్థానాల్లో భాజపాని గెలిపించాలని కోరారు. తెలంగాణలో కనీసం 12 సీట్లు గెలవాలని, మెదక్ భాజపా అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన 'భాజపా విశాల జన సభ'లో ప్రసంగించిన ఆయన తెలంగాణలో కనీసం 12 స్థానాల్లో భాజపాను గెలిపించాలని ఓటర్లను కోరారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి మోదీ కృషి చేశారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేయాలన్న పట్టుదలతో ముందుకెళ్తున్నారు. మోదీని మూడోసారి ప్రధానిని చేస్తే అవినీతి అంతానికి కృషి చేస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాల్సి ఉంది. మజ్లిస్‌కు భయపడటం వల్లే భారాస, కాంగ్రెస్ నిర్వహించడం లేదు. మిగతా 2లో..


## పదేళ్ల బిజెపి పాలనలో భ్రష్టుపట్టిన దేశం



- అన్ని రంగాల్లో పాలనా వైఫల్యం
- బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై దాడులు
- రూపాయి విలువ దారుణంగా పడిపోయినా చర్యల్లేవు
- నినాదాలతో హోరెత్తించడం తప్ప జరిగింది శూన్యం
- సూర్యాపేట సభలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

**సూర్యాపేట,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ):** పదేండ్ల బీజేపీ పాలనలో ఏ వర్గానికి అయినా న్యాయం జరిగిందా అంటే లేదనే చెప్పాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడ చూసినా మహిళలపై దౌర్జన్యాలు జరుగు తున్నాయని ఆరోపించారు. దళిత, పేద మహిళలపై దాడులే జరుగు తున్నాయని అన్నారు. దేశ చరిత్రలో ఏనాడు కూడా పడిపోని విధంగా రూపాయి విలువ రూ.83కి పడిపోయిందని తెలిపారు. అంతర్జాతీయంగా ఇదీ భారతదేశ గౌరవం.. ఇది బీజేపీ పరిపాలన ఫలితమని అన్నారు. సూర్యాపేట రోడ్ షోలో కేసీఆర్ మాట్లాడుతూ.. మేక్ ఇన్ ఇండియా, సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్ వంటి పెద్ద పెద్ద నినాదాలు ఇచ్చారు.. వాటి వల్ల ఏమైనా లాభం జరిగిందా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా 18 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. వాటిని భర్తీ చేయడానికి మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. భేటీ బచావో ? బేటీ పడావో అని నినాద మిచ్చారు.. మరి ఒక్క బేటీని అయినా బచాయించారా? ఒక్క బేటీ అయినా పడాయించారా? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఒక పార్టీ మిగతా 2లో..

## ప్రజా నాడి




## సీఎం అయితే మాకేంటి..?

**అక్రమాల వల్లే అరెస్ట్ చేశాం - ఈడీ కౌంటర్ అఫిడవిట్ దాఖలు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** ఢిల్లీ లిక్కర్ కుంభకోణంతో ముడిపడిన మనీల్యాండరింగ్ కేసులో తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. కేజ్రీవాల్ పెద్ద ఎత్తున సాక్ష్యాధారాల ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించింది. కుంభకోణం జరిగిన టైంలో ఏకంగా 173 సెల్ ఫోన్స్ ధ్వంసం చేయడంతో పాటు ఆధారాలను ధ్వంసం చేశారని కేంద్ర దర్యాప్తు సంస్థ తెలిపింది. కేజ్రీవాల్ కు ఏకంగా తొమ్మిది సార్లు నోటీసులు పంపినప్పటికీ ఆయన విచారణకు రాలేదని ఈడీ పేర్కొనింది. సమన్లను పదేపదే దాట వేశారు.. ఇదే సమయంలో అరెస్ట్ నుంచి రక్షణను ఇవ్వలేమని ఢిల్లీ హైకోర్టు కూడా తేల్చిచెప్పడంతో కేజ్రీవాల్ ను అరెస్ట్ చేశామని ఈడీ తెలిపింది.కాగా, ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచ్ నుంచి కేజ్రీవాల్‌కు రిలీఫ్ దొరకలేదు అందుకే అతడి ఇంట్లో సోదాలు నిర్వహించిన తర్వాత అరెస్ట్ చేశామని కౌంటర్ అఫిడవిట్‌లో ఈడీ వివరించింది. లోక్‌సభ ఎన్నికల సమయంలో అరెస్ట్ చేశారనే ఆరోపణలకు కౌంటర్ ఇస్తూ%ొ% నిందితుడి స్థాయితో తమకు సంబంధం లేదు, సాక్ష్యాలను ఆధారంగా మాత్రమే చర్యలు తీసుకున్నామని వెల్లడించింది. నేరారోపణలు ఉన్న రాజకీయ నాయకులకు అరెస్టు నుంచి మినహాయింపు ఇస్తే ఎన్నికల ప్రక్రియ సమగ్రతను దెబ్బ తీసినట్టేనని ఈడీ కామెంట్స్ చేసింది. ఆధారాలను మిగతా 2లో..

## ఎన్నికల వేళా.. భానుడి భగభగలు

**దేశ వ్యాప్తంగా భారీ ఉష్ణోగ్రతలు నమోదు**

**ఒడిశాలో3.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**

**ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయన్న వాతావరణ శాఖ**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో సెకండ్ విడత ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. ఇదిలా ఉంటే కేంద్ర వాతావరణ శాఖ బాంబ్ పేల్చింది. పోలింగ్ జరగబోయే రాష్ట్రాల్లో భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాలకు సంబంధించి గురువారం నమోదైన ఉష్ణోగ్రతల లిస్టును ఐఎండీ విడుదల చేసింది. ఒడిశాలోని ఝర్సుగూడ అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. గురువారం 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు పేర్కొంది. ఇక కోల్‌కతాలోనూ మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర




వద్దు అనేవాళ్ళు బీజేపీకి ఓటేయాలని సూచించారు. గత పదేళ్లుగా బీజేపీ ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేసిందని సీఎం రేవంత్ ఆరోపించారు. సీఏఏ, ఆర్టికల్ 370రద్దు, రైతుల చట్టాలు ..ఇలా ప్రతిపక్షాలు వద్దని వారించినా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనే భావాజాలంతో ఆర్ఎస్ ర్ఎస్ ఉందన్నారు. అప్పుల ఊబిలో నయా భారతాన్ని మోదీ తాకట్టు పెట్టారని సీఎం రేవంత్ ఆరోపించారు . 2014 నుంచి మోదీ ఒక్కరే 113 లక్షల కోట్ల అప్పులు చేశారని చెప్పారు. దేశం మీద 168 లక్షల కోట్లు భారం మోపారని తెలిపారు. జీఎస్టీ పేరుతో పన్నులు విధించి కేంద్రం ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. పిల్లలు వాడే పెన్సిల్ పై కూడా మోదీ జీఎస్టీ వేశారని..భక్తులమని చెప్పుకునే బీజేపీ చివరకు అగరబత్తులపై కూడా జీఎస్టీ వేసిందని విమర్శించారు. దానీ,అంబానీ, అమెజాన్ ల ఒత్తిడిలకు మోదీ సర్కార్ తలొగ్గిందని మండిపడ్డారు. మోదీ 10 సంవత్సరాలలో ప్రభుత్వం సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మేశారని ఆరోపించారు. రూ.60 ఉన్న పెట్రోల్ రేటును ఇవాళ 110కి పెంచారని .. సామాన్యులు కూడా బతకలేని విధంగా నిత్యవసర ధరలు పెంచారని ధ్వజమెత్తారు. మళ్లీ మోదీ వస్తే దేశం సర్వనాశనమేనని అన్నారు. శసంపదను బీజేపీ ధనవంతులకు దోచిపెట్టిందని మండిపడ్డారు. దేశాన్ని, సంపదను కాపాడేందుకు కాంగ్రెస్ పోరాడుతోందన్నారు. మోదీ ప్రభుత్వం పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి కేవలం 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందన్నారు. . ఢిల్లీ సరిహద్దులో లక్షల మంది రైతులు 16 నెలలు ధర్నా చేశారని ఆరోపించారు. రైతులను ఆదుకుంటామని చెప్పి 3 నల్ల చట్టాలు తెచ్చారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా.. కృష్ణా జలాల్లో వాటా వంటి అంశాలతో ఛార్జ్‌షీట్ లో పలు విషయాలను ప్రస్తావించింది.. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి అన్నారు. అలా జరగకుండా ఉండాలంటే బీజేపీకి ఓటు వెయ్యొద్దంటూ సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలు ఇస్తామని మోదీసర్కార్ మోసం చేసిందని.. కొందరి ఒత్తిళ్లకు మోదీ తలొగ్గారంటూ రేవంత్ పేర్కొన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు.. హామీ ప్రకారం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాలి.. కానీ 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్నారు.. రూ.15 పైసలు కూడా వేయలేదన్నారు. అగ్గిపె÷-టటె, అగరుబత్తిపై కూడా జీఎస్టీ విధించారు.. నయా భారతాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారంటూ సీఎం రేవంత్ రెడ్డి ÷ర్ అయ్యారు. పదేళ్లలో మోదీ రూ.113 లక్షల కోట్ల అప్పు చేశారు.. ఎల్ఐసీ సహా ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నారన్నారు.. డబుల్ ఇంజిన్ అంటూ బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని.. దేశ ఆస్తులు, సంపదను బడా వ్యాపారులకు అప్పగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు.

## జేఈఈ మెయిన్ 2024 ఫలితాల్లో తెలుగోళ్ల సత్తా

ముందుగానే రిజల్ట్స్‌ను విడుదల చేసింది. హందేకర్ విదిత్, ముత్తవరపు అనూప్, వెంకట సాయి తేజ మదినేని, రెడ్డి అనిల్, రోహన్ సాయి బాబా, శ్రీయాశస్ మోహన్ కల్లూరి, కేసం చన్న బసవ రెడ్డి, మురికినాటి సాయి దివ్య తేజ రెడ్డి, రిషి శేఖర్ శుక్లా, తవ్వ దినేశ్ రెడ్డి, గంగ శ్రేయాస్, పొలిశెట్టి రితిష్ బాలాజీ, తమటం జయదేవ్ రెడ్డి, మావూరు జస్విత్, దొరిసాల శ్రీనివాస రెడ్డి చింటు సతీష్ కుమార్, షేక్ సురజ్, మకినేని జిష్ణు సాయి, తోటంశెట్టి నిఖిలేష్, అన్నరెడ్డి వెంకట తనిష్ రెడ్డి, తోట సాయి కార్తీక్, మురసాని సాయి యశ్వంత్ రెడ్డికాగా జేఈఈ మెయిన్‌లో కటాఫ్ మార్కులను కూడా ఎన్‌టీఏ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. దీంతో ఈ ఏడాది మొత్తం 2,50,284 అభ్యర్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అర్హత సాధించినట్లు వెల్లడించింది. జేఈఈ మెయిన్‌లో కటాఫ్ మార్కులు సాధించిన తొలి 2.50 లక్షల మందిని మాత్రమే అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అనుమతిస్తారన్న సంగతి తెలిసిందే. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఏప్రిల్ 27 నుంచి మే 7 వరకు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుంది. అర్హత సాధించిన వారంతా దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు. అడ్మిట్ కార్డులు మే 17 నుంచి 26 వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మే 26వ తేదీన రెండు సెషన్లలో ఈ పరీక్ష జరుగుతుంది. ఉదయం సెషన్‌లో పేపర్ 1 పరీక్ష 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్‌లో పేపర్ 2 పరీక్ష 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాలు జూన్ 9న విడుదల అవుతాయి.

## ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

అయిదే ఆ నోటీసులకు ప్రభాకర్ రావు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో తాజాగా రెడ్ కార్నర్ తాఖీదులిచ్చారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రణీత్ రావును పోలీసులు అరెస్టు చేసిన తర్వాత ఫ్యామిలీ ట్రిప్ పేరుతో ఆయన రాష్ట్రం విడిచిపెట్టి పోయారు. అనంతరం విదేశాలకు వెళ్లిపోయారు. అయితే ప్రస్తుతం ఆయన అమెరికాలోని టెక్సాస్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆరు నెలల వీసాపై ప్రభాకర్‌రావు అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. కాగా, తాను క్యాన్సర్ చికిత్స కోసం అమెరికా వచ్చినట్లు ప్రభాకర్‌రావు ఇప్పటికే వెల్లడించారు. జూన్ లేదా జూలైలో హైదరాబాద్‌కు తిరిగి వస్తానని గత నెల ఓ పోలీసు ఉన్నతాధికారికి ఫోన్‌లో తెలిపిన విషయం తెలిసిందే.

## ముగిసిన నామినేషన్ల స్వీకరణ

547 మంది అభ్యర్థులు 856 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల సంఘం విడుదల చేసింది. చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు దాఖలు అయినట్టు తెలుస్తోంది. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ ప్రక్రియ ముగియగా.. మొత్తం 17 స్థానాలకు గాను 600 మందికి పైగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు కూడా నామినేషన్ సమయం నేటితో ముగిసింది. కాగా, దీనికి 13కి పైగా నామినేషన్ల దాఖలు అయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. దీనికి కూడా ఇవాళ చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు దాఖలు అయినట్టు సమాచారం. రేపు నామినేషన్ల పరిశీలన, ఈనెల 29వ తేదీన ఉపసంహరణకు గడువు ఉందని అధికారులు వెల్లడించారు.

## కాళేశ్వరంపై అధికారులతో జస్టిస్ చంద్రఘోష్ సమీక్ష

నిపుణుల అభిప్రాయాలను తీసుకొని విచారణ మొదలు పెడతామని జస్టిస్ చంద్రఘోష్ అన్నారు. విచారణలో ఎన్ డీ ఎస్ ఏ, విజిలెన్స్ రిపోర్ట్, కాగ్ రిపోర్టును పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇంజనీర్లు, ఎన్ డీఎస్ ఏ అథారిటీతో కూడా సమావేశం అవుతామన్నారు. వీరిచ్చే టెక్నికల్ అంశాలను పరిగణనలోకి తీసుకొని విచారణ కొనసాగిస్తామన్నారు. కాళేశ్వరం బ్యారేజీతో సంబంధమున్న ప్రతి ఒక్కరిని కలిసి సమాచారం సేకరిస్తామన్నారు. లీగల్ సమస్యలు తలెత్తకుండా విచారణ కొనసాగిస్తామన్నారు.రెండోసారి మేడిగడ్డ గ్రౌండ్ కు వెళ్లి బ్యారేజీలను పరిశీలిస్తామన్నారు.నిర్మాణ సంస్థలతోపాటు అవసరమైతే రాజకీయ నాయకులకు సైతం నోటీసులు ఇస్తామన్నారు. సెకండ్ విజిట్లో మేడిగడ్డ గ్రౌండ్ కు వెళ్లి బ్యారేజీలను పరిశీలన చేస్తాం. ఇప్పటివరకు పవర్ పాయింగ్ ప్రజెంటేషన్ల ద్వారా విషయాలను తెలుసుకున్నాను. నివేదిక ల ఆధారంగానే విచారణ కొనసాగుతుందన్నారు జస్టస్ చంద్రఘోష్. దానితోపాటు ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోనికి తీసుకుంటామని జస్టిస్ చంద్రఘోష్ వివరించారు.



# పదేళ్ల బిజెపి పాలనలో భ్రష్టుపట్టిన దేశం

ఏమో దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుద్ది.. ఇంకో పార్టీ ఏమో ఏ ఊరికి వెళ్తే ఆ ఊరి దేవుడి మీద ఒట్లు పెట్టుకుంటుందని కేసీఆర్ విమర్శించారు. ఒకడేమో ఓట్లు.. ఒకడేమో ఒట్లు ఇదే రాష్ట్రంలో జరుగుతుందని విమర్శించారు. అద్భుతమైన యాదాద్రి దేవాలయాన్ని నిర్మించుకున్నాం.. కానీ ఏనాడైనా దాన్ని ఓట్ల కోసం వాడుకున్నామా? అని ప్రశ్నించారు. ఒకడొచ్చి బీజేపీకి బీఆర్ఎస్ బీటీమ్ అని కొంతమంది అంటున్నారని.. కానీ భువనగిరిలో ఏం జరిగిందని గుర్తుచేశారు. ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్ అయిపోయి.. బీఆర్ఎస్ చైర్మన్‌ను దించేశారని అప్పుడు కాంగ్రెస్ నుంచి చైర్మన్, బీజేపీ నుంచి వైఎస్ చైర్మన్ అయ్యారని చెప్పారు. మరి ఎవరికి ఎవరు బీ టీమ్ అని ప్రశ్నించారు. ఇవాళ మోదీ ప్రభుత్వ హయాంలో రూపాయి విలువ పడిపోయింది.. మహిళలకు రక్షణ లేదు.. పేదరికం, నిరుద్యోగం పెరిగిపోతుంది.. ఇలా అనేక సమస్యలు

ఉంటే, అదేమీ లేదన్నట్టుగా.. అక్షింతలు కలపాలి, తీర్థం పుచ్చుకోవాలి, ప్రసాదం తినాలి, ఊరేగింపులు తీయాలి అన్నట్టుగా బీజేపీ తీరు ఉందని విమర్శించారు. ఈ అక్షింతలు, ఈ పులిహోర, ఈ తీర్థాలు, కాషాయ జెండాల ఊరేగింపులు మన కడుపు నింపుతుందా? అని ప్రశ్నించారు. మన పొలాలకు నీళ్లను తీసుకొస్తుందా అని నిలదీశారు. ప్రతి బోర్‌కు మీటర్ పెట్టాలని.. లేదంటే నిన్ను పడగొడతా, నీ ఎమ్మెల్యేలను కొంటా అన్నట్టుగా మోదీ ప్రభుత్వం వ్యవహరించిందని కేసీఆర్ గుర్తు చేశారు. నా



తలకాయ తెగిబడ్డాసరే రాష్ట్ర ప్రజలకు కరెంటు కావాలి? మీటర్ పెట్టనని స్పష్టం చేశానని చెప్పారు. 'ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే ఏమంటారు.. మేం రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని చెప్పినా కూడా మాకే ఓటేసింగ్రు.. అందుకే తెల్లారి నుంచే మీటర్లు పెడతారు' అని కేసీఆర్ అన్నారు. అందుకే రైతులు ఆలోచించుకోవాలని సూచించారు.

మోదీ వచ్చి రాగానే ఏడు మండలాలను తీసుకెళ్లి ఏపీకి ఇచ్చేశారని కేసీఆర్ తెలిపారు. 400 మెగావాట్ల సీలేరు ప్రాజెక్టును తీసుకెళ్లి ఆంధ్రాకు అప్పజెప్పారని మండిపడ్డారు. మోదీ లేకుండా, బీజేపీ లేకుండా ఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న తెలంగాణకు బ్రహ్మాండంగా లాభం జరిగేదని అన్నారు. తెలంగాణ భారీగా నష్టపడ్డదే బీజేపీ కేంద్ర ప్రభుత్వం వల్ల అని వ్యాఖ్యానించారు. మళ్లీ సిగ్గులేకుండా ఓట్లు ఎలా అడుగుతున్నారని ప్రశ్నించారు. ఆనాడు తప్పిపోయి ఓటేస్తే నలుగురు ఎంపీలుగా గెలిచారు. వీళ్లు ఒక్క రూపాయి పనైనా చేశారా? ఇప్పుడు గెలిపిస్తే ఏం చేస్తారని విమర్శించారు. 'మా వయసు మీరిపోతుంది.. ఈ తెలంగాణ మీది.. భవిష్యత్తు మీది.. ఈ రాష్టాన్ని ముందుకు నడిపేది మీరు.. పార్లమెంటులో ఏం జరుగుతుంది? ఎవరు గెలిస్తే మనకు మేలు జరుగుతుందనేది యువకులు ఆలోచించాలని' చెప్పారు.

## మరోమారు ప్రధానిగా మోడీ రావాలి

భాజపా అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కచ్చితంగా నిర్వహిస్తాం అని అమిత్‌షా అన్నారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేసేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏకతాటిపై నడుస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతిలో మునిగిపోయాయి. కాంగ్రెస్ నేతలు తెలంగాణను ఢిల్లీ



ఏటీఎంగా మార్చారని అమిత్‌షా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో ప్రధాని మోదీ మూడు రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 30న ప్రధాని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఆందోల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం, శేరిలింగంపల్లి పరిధిలోని ఐటీ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. మే3న వరంగల్ పార్లమెంటు పరిధిలో నిర్వహించే బహిరంగ సభలో మోదీ పాల్గొంటారు. అలాగే, నల్లగొండ, భువనగిరి నియోజకవర్గాల కోసం సంయుక్తంగా నిర్వహించే మరో సభకూ హాజరవుతారు. 4న నారాయణపేట, వికారాబాద్‌లో నిర్వహించే ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు.



## సీఎం అయితే మాకేంటి..?

బట్టి ఒక వ్యక్తిని అరెస్టు చేయడం స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల భావనను ఉల్లంఘించినట్టు కాదని చెప్పింది. కేజ్రీవాల్ వాదనతో ఏకీభవిస్తే నేరస్థులైన రాజకీయ నాయకులకు అరెస్టుల నుంచి మినహాయింపు లభిస్తుందని అనే భావన వస్తుందని ఈడీ చెప్పుకొచ్చింది. అయితే, ఈడీ కౌంటర్ అఫిడవిట్‌లోని అంశాలను ఆమ్ ఆద్మీ పార్టీ తిరస్కరించింది. దర్యాప్తు సంస్థ అన్నీ అబద్ధాలే చెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవని.. బీజేపీ రాజకీయ విభాగంగా ఈడీ మారిపోయి.. అబద్ధాలు చెప్పే యంత్రంగా ఈడీ తయారయ్యిందని ఆప్ విమర్శలు చేసింది.

## ఎన్నికల వేళా.. భానుడి భగభగలు

భారీగానే ఉష్ణోగ్రత నమోదైంది. ఇక దక్షిణ పశ్చిమ బెంగాల్‌లో రెడ్ అలర్ట్ ప్రకటించింది.ఇదిలా ఉంటే మరిన్ని రోజులు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అయితే ఈ ఎఫెక్ట్ పోలింగ్‌పై తీవ్ర ప్రభావం పడుతుందని ఎన్నికల సంఘం ఆందోళన చెందుతోంది. ఇప్పటికే ఆయా ఏర్పాట్లు చేసినా.. ఓటు వేసేందుకు ప్రజలు భయపడతారేమోనని భావిస్తోంది. ఈ నేపథ్యంలో బీహార్‌లో పోలింగ్ సమయాన్ని పెంచింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకే పోలింగ్ జరగనుంది. కానీ ఇక్కడ రెండు గంటల పాటు పొడిగించారు. అంటే సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.శుక్రవారం జరిగే రెండో విడత పోలింగ్‌లో కేరళలోని మొత్తం 20 స్థానాలకు, కర్ణాటకలోని మొత్తం 28 స్థానాల్లో 14 స్థానాలకు, రాజస్థాన్‌లో 13, మహారాష్ట్ర 08, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఐదు స్థానాల చొప్పున, అస్సాం, బీహార్, చత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లో ఒక్కో రాష్ట్రంలో 03 స్థానాలకు, మణిపూర్, త్రిపుర, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల్లో ఒక్కో సీటుకి ఎన్నికలు జరగనున్నాయి.

# కాంగ్రెస్ వారసత్వపన్నుతీసుకురావాలని చూస్తోంది

**నాడు రాజీవ్ గాంధీ వారసత్వ పన్నును రద్దుచేశారు**
**మతప్రాతిపదికన విభజనతో దేశాన్ని విచ్ఛిన్నం చేసింది**
**నామ్‌దార్లు.. కామ్‌దార్‌లను అవమానించడం కొత్తేమీ కాదు**
**"వారతస్వ పన్ను" వ్యాఖ్యలపై ప్రధాని ఘాటు విమర్శలు**

మొరెనా,ఏప్రిల్25 (ప్రజా మంటలు): కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీ నాయకులు విమర్శల తీవ్రత పెంచారు. ఇప్పటికే రాహుల్ గాంధీ చేసిన " సంపద పునర్విభజన", శామ్ పిట్రోడా చేసిన "వారతస్వ పన్ను" వ్యాఖ్యలపై ప్రధాని ఘాటుగా స్పందిస్తున్నారు. అన్ని రాష్ట్రాల ఎన్నికల ర్యాలీల్లో ఈ ప్రస్తావననే ముందుకు తీసుకువస్తున్నారు. తాజాగా మరోసారి వారసత్వ పన్నుపై ప్రధాని నరేంద్రమోడీ మధ్యప్రదేశ్ మొరెనాలోని ఎన్నికల ర్యాలీలో ప్రస్తావిస్తూ, కాంగ్రెస్‌పై సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1984లో మరణించిన తర్వాత అధికారంలోకి వచ్చిన రాజీవ్ గాంధీ, మరణానంతరం ఆమె సందప ప్రభుత్వానికి వెళ్లకుండా కాపాడేందుకు వారసత్వ పన్నును రద్దు చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ ఆ పన్నుని తీసుకురావాలని భావిస్తోందని ప్రధాని మోడీ ఆరోపించారు. కాంగ్రెస్ మతప్రాతిపదికన విభజనకు అంగీకరించి దేశాన్ని విచ్ఛిన్నం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వానికి తమ డబ్బు వెళ్లకుండా రాజీవ్ గాంధీ వారసత్వ పన్నుని రద్దు చేశారని అన్నారు.కాంగ్రెస్ ఓవర్సీస్ చైర్మన్ శామ్ పిట్రోడా మాట్లాడుతూ.. అమెరికాలో వారసత్వ పన్ను ఉందని, ఇండియాలో కూడా తీసుకురావాలని కోరాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదస్పదం అయ్యాయి. ప్రజల సంపదను లాక్కునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధాని మోడీ ఓటర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మరోవైపు రాహుల్ గాంధీ ఇటీవల సంపద సర్వే చేస్తాని, సంపద పునర్విభజన చేస్తామని చెప్పడం కూడా వివాదాస్పదంగా మారింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రాజస్థాన్ బన్స్వారాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ.. " కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మన సంపదను చొరబాటుదారులు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి పంచాలని చూస్తోంది"అని ఆరోపించారు. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఈ దేశ వనరులపై ముస్లింలకు తొలిహక్కు ఉందనే వ్యాఖ్యలను ప్రధాని ప్రస్తావించారు. కాంగ్రెస్ మన తల్లులు, సోదరీమణులు మంగళ సూత్రాలను, బంగారాన్ని లాక్కోవాలని చూస్తోందని విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉంటే కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీసీ రిజర్వేషన్ కోటాలో ముస్లిం కోటా వర్తింపచేస్తున్నట్లు ప్రకటించడం మరో వివాదాన్ని రాజేసింది. మతప్రాతిపదిక రిజర్వేషన్లను రాజ్యాంగం ఆమోదించదని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం దీనికి వ్యతిరేకమని, ఇలా కాంగ్రెస్ దొడ్డిదారిన ముస్లిం కోటా తీసుకురావడం బాబాసాహెబ్‌కి వెన్నుపోటు పొడవడమే అని ప్రధాని ఆరోపించారు. రాహుల్ గాంధీ తనపై చేసిన వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. కుల గణన గురించి మాట్లాడినప్పుడు మోదీ%ౌ% కులం లేదు.. అంటారని.. మీరు %వాదీజ% ఎలా ఉన్నారు?..అంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ తరుణంలో తనపై చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోదీ స్పందించారు. తనపై కాంగ్రెస్ "షెహజాదా" రాహుల్ గాంధీ చేసిన అవమానకరమైన వ్యాఖ్యల పట్ల ప్రజలు కలత చెందవద్దని, కోపగించవద్దని అభ్యర్థిస్తున్నానన్నారు. తాము "కామ్‌దార్" (పనివంతులు).. అతనికి "నామ్‌దార్" (పేరు కలిగిన వారు) అనే పేరు ఉంది.. "నామ్‌దార్లు" సంవత్సరాలుగా "కామ్‌దార్‌లను" అవమానించడం కొత్తేమీ కాదు.. కాబట్టి ప్రజలు అతనిపై స్పందించి సమయం వృధా చేసుకోకుండా ముందుకు సాగాలి. అతను (రాహుల్ గాంధీ) చాలా కలత చెందాడు.. కలవరపడ్డాడు.. అతను కొన్ని రోజుల్లో మమ్మల్ని కూడా మరింత అవమానపరుస్తాడు. మేం సామాన్యులం, తాను పేద తరగతి నేపథ్యం నుంచి వచ్చాను కాబట్టి ఇలాంటి అవమానాలు తనకు కొత్త కాదు.. అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని మొరెనాలో విజయ్ సంకల్ప్ ర్యాలీని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా తన తల్లులు, సోదరీమణుల ఆప్యాయత చూసి తన కళ్లలో నీళ్లు తిరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ భావోద్వేగానికి లోనయ్యారు. ఆ తర్వాత బీజేపీ నేతలకు కీలక సూచనలు చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఉద్వేగభరితమైన పోస్ట్ చేయడం ద్వారా, ప్రజలు, ముఖ్యంగా మహిళలకు అవగాహన కల్పించాలని ప్రధాని మోడీ బీజేపీ నాయకులకు సూచించారు. ఇంతకీ విషయం ఏంటో తెలుసా? రాజస్థాన్ బీజేపీ అధికార ప్రతినిధి లక్ష్మీకాంత్ భరద్వాజ్ తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ %శ% ఖాతా నుండి ఒక వార్తా కథనాన్ని పంచుకున్నారు. మారుమూల గ్రామానికి చెందిన ఒక చదువురాని మహిళ ఈవీఎంలో మోదీజీ ఫోటో కోసం వెతుకుతున్నారని, ఒకరు గట్టిగా మాట్లాడి మోదీని ఓడించవచ్చని భావించే చెడు స్వభావం గల వ్యక్తి అని రాశారు. మోదీజీ ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. ఈ అవినీతి కుటుంబానికి ఎప్పుడు అర్థం అవుతుందో తెలియదు. అంటూ రాసుకొచ్చారు. సదరు మహిళ మొదటి దశలో ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌కు వెళ్లారని లక్ష్మీకాంత్ భరద్వాజ్ పేర్కొన్నారు. ఇక్కడ ఈవీఎంపై ప్రధాని మోదీ ఫోటో లేకపోవడంతో మహిళ రచ్చ సృష్టించింది. అనంతరం ప్రధాని మోదీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారని అధికారులు మహిళకు వివరించారు. ఆ తర్వాత ఆ మహిళ ఓటు వేసింది. బీజేపీ అధికార ప్రతినిధి లక్ష్మీకాంత్ భరద్వాజ్ చేసిన ఈ ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ఇలా రాశారు, 'తల్లులు , సోదరీమణుల ఆప్యాయతను చూసి నా కళ్లలో నీళ్లు తిరిగాయి, ఈ రుణం తీర్చుకోవాలనే సంకల్పం నాకు కూడా ఉంది, కానీ లక్ష్మీకాంత్ జీ, ఇది మన బీజేపీ కార్యకర్తల బాధ్యత. మేము ఈ వివరాలకు శ్రద్ధ చూపుతాం.

# ఏఐసీసీ కంటే తోపులు ఎవరూ లేరు

## పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కోదండరెడ్డి

## జగ్గారెడ్డి, కోదండ రెడ్డి సమక్షంలో చేరికలు

హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు): ఏఐసీసీ కంటే ఇక్కడ తోపులు ఎవరూ లేరని చేరికల సందర్భంగా పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కోదండరెడ్డి వ్యాఖ్యానించారు. ఎవరు పార్టీలో చేరినా చేర్చుకుంటామన్నారు. పార్టీకి నష్టం చేసినవాళ్ళు అయినా.. చేర్చుకోవాలని ఏఐసీసీ ఆదేశించిందన్నారు. నాయకులు ఎవరు నారాజ్ కావద్దు..కలిసి పని చేయాల్సిందే అని తెలిపారు. నాకు వ్యతిరేకంగా పని చేసిన వాళ్ళు వచ్చి చేరినా నేను అభ్యంతరం చెప్పరన్నారు. ఏఐసీసీ కంటే ఇక్కడ తోపులు ఎవరూ లేరని.. చేరికల సందర్భంగా పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కోదండరెడ్డి అన్నారు. జగ్గారెడ్డి, కోదండ రెడ్డి సమక్షంలో ఏఐసీసీ ఆదేశాల మేరకు చేరికలు ఉంటాయన్నారు. ఎన్నికల వరకు పార్టీలో పని చేసి.. ఎన్నికల సమయంలో కొందరు బయటకు వెళ్లారన్నారు. వాళ్ళందరి విషయంలో పార్టీ తిరిగి చేర్చుకోవాలని ఏఐసీసీ, పీసీసీ కి ఆదేశించిందన్నారు బీఆర్ఎస్ నుండి ఎవరు వచ్చినా చేర్చు కోండి అని ఆదేశాలు ఉన్నాయన్నారు. ఎవరు పార్టీలోకి రావాలని అనుకున్నా కండువా కప్పేస్తామన్నారు. కండిషన్ తో చేరికలు ఉండవన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఓడిపోయినా వాళ్ళు నారాజ్ కావద్దన్నారు. మీడియాకు ఎక్కోద్దు, ఇది అధిష్టానం ఆదేశం అన్నారు. అందరూ కలిసి పని చేయాల్సిందే అన్నారు. కాంగ్రెస్ కి నిర్దిష్ట సిద్ధాంతం.. నియమాలు ఉన్నాయని కోదండ రెడ్డి అన్నారు. ప్రాంతీయ పార్టీలకు అవకాశవాదమే ఎజెండా అన్నారు. బీజేపీ కూడా రూపాంతరం చెందిందన్నారు. అద్వానీ, మోడీ వేరు వెరూ పద్ధతిలో విధ్వంసం చేశారన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టారని మండిపడ్డారు.

# సిద్దిపేటను 40 ఏళ్లుగా ఎకే కుటుంబం దోచుకుంది

## బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్

హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు): బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు బీఆర్ఎస్, కాంగ్రెస్ లపై ఫైర్ అయ్యారు. సిద్ధపేటను 40 ఏళ్లుగా ఒకే కుటుంబాన్ని దోచుకుంటుందని రఘునందన్ రావు ఆరోపించారు. ప్రజలు ఆ కుటుంబాన్ని వద్దనుకొని బీజేపీని కోరుకుంటున్నారని అన్నారు. సిద్దిపేటలో నిర్వహించిన విజయ సంకల్ప సభలో రఘునందన్ రావు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాంధీ భవన్ ముందు "నయవంచన" అని రాసిన బోర్డు పెట్టుని ధర్నా చేస్తున్నట్లు యాక్టింగ్ చేస్తున్నారన్నారు. దేశంలో నయవంచన అనే పదానికి పర్యాయ పదం కాంగ్రెస్ పార్టీ అని రఘునందన్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో మెజార్టీ ప్రజలను వంచించిందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చా.. దేశంలో రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు, రెండు రాజ్యాంగాలను తెచ్చిందన్నారు.నాటి నరేంద్రుడి కలను ప్రధాని మోదీ నెరవేరని పేర్కొన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన మన దేశం గురించి గొప్పగా చెప్పుకునే విధంగా మోదీ చేశార న్నారు. ఇదే నియోజకవర్గంలో 1995లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ 19 వేల ఓట్లు సాధించిందని చెప్పారు. నక్సలైట్ల ప్రభా వం అధికంగా ఉన్నప్పటికీ.. కాషాయ జెండాను విడిచి పెట్ట మని లేదంటే చంపేస్తామని బెదిరించినప్పటికీ వదలలేదని గుర్తుచేశారు. సిద్దిపేట గడ్డ కాషాయానికి అడ్డ అన్నారు. దేశం లో మోదీని మరోసారి గెలిపిస్తే దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచం లోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. తనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు.

# అమరవీల స్థూపం వద్దకు రా..

## రాజీనామా పత్రంతో నేను వస్తా.. నువ్వు వస్తావా?

## రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదాం

## నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా!

## సిఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్

హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు): తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మెదక్ రోడ్ షోలో ఎమ్మెల్యే హరీష్ రావు సంచలన కామెంట్స్ చేశారు. అమరవీల స్థూపం వద్దకు రాజీనామా పత్రంతో తాను వస్తానని.. నువ్వు వస్తావా.. అని ప్రశ్నించారు. ఆగష్టు 15 లోపు రుణమాఫీ చేయడం నిజమైతే, ఆరు హామీలు అమలు చేయడం నిజం అయితే అమరవీరుల స్థూపం వద్దకు రా.. రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదామన్నారు. నువ్వు చెప్పినవి అమలు చేస్తే తన రాజీనామా లేఖను ఆ మేధావులు, స్పీకర్?కి ఇస్తారు. ఒకవేళ చేయకుంటే నీ రాజీనామా లేఖను గవర్నర్?కు ఇస్తారని తెలిపారు. నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా అంటూ సవాల్ విసిరారు. ఉద్యమ కారులు అంటే బిఆర్ఎస్ పార్టీ అని కొనియాడారు. బీఆర్ఎస్ నాయకులను చూస్తే ఎండ కూడా బయపడుతున్నది అంటూ తమ శక్తి, స్థాయి గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 25 ఏళ్ళుగా మెదక్?లో గులాబి జెండా ఎగురుతున్నది. ఇతర జెండాలేవీ ఎగురలేదని గుర్తు చేశారు. మెదక్ జిల్లా గులాబి అడ్డా. మళ్ళీ బిఆర్ఎస్ గెలువబోతున్నదని జోస్యం చెప్పారు. 10 ఎళ్ళలో కేసీఆర్ ఏం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అడుగుతున్నారు. కేసీఆర్ వల్లనే జిల్లా అయ్యింది. కొత్తగా నిర్మించిన కలెక్టరేట్ భవనం నిర్మించబడిందని చెప్పారు. కాబట్టే నామినేషన్?కు మెదక్?కు వచ్చినట్లు తెలిపారు. మెదక్?ను ఇందిరా గాంధీ అభివృద్ధి చేసిందని పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. సందర్భం వచ్చినప్పుడల్లా పేగులు మెడలో వేసుకుంటా అంటున్నారు. అలా రాక్షసులు వేసుకుంటారని, సీఎం రేవంత్ తన స్థాయిని తగ్గించుకొని మాట్లాడుతున్నారన్నారు. మెదక్ అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు సీఎం రేవంత్?కు లేదని చెప్పారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి, మెడికల్ కాలేజీలు తెచ్చింది కేసీఆర్ అని ఈ సందర్భంగా మరోసారి చెప్పారు. అందమైన నాలుగు లైన్ రహదారి తీసుకు వచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ అమలు అని బాండ్ పేపర్ మీద రాసారు. ఇప్పుడు బాండ్ పేపర్ పరువు తీశారు అని ఎద్దేవా చేశారు. ఈ ముఖ్యమంత్రికి తన ఎత్తు గురించి ఉన్న ధ్యాస రైతుల సమస్య పట్ల లేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 200 పైగా రైతులు చనిపోయారు. ఆటో కార్మికులు 30 మంది చనిపోయారని.. వారిని పరామర్శించకుండా ఢిల్లీలో తిరుగుతారని కౌంటర్ వేశారు. బిజెపి రఘునందన్ మాటలు నమ్మడమంటే నీళ్లు లేని బావిలో దూకడమే అని విమర్శించారు.

# కెన్యాలో వరద బీభత్సం..38 మంది మృతి

కిటెంగెలా,ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):



కెన్యాను భారీ వర్షాలు ముంచెత్తాయి. కెన్యాలో వరదలు విధ్వంసం సృష్టించడంతో 38 మంది మృతి చెందారు. జనజీవనం పూర్తిగా స్థంబించిపోయింది. గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు కారణంగా అనేక ప్రాంతాల్లో నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. నదుల నీరంతా నివాస ప్రాంతాల్లోకి రావడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. చాలా వరకు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. లక్ష మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారని అధికారులు చెబుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వీదుల్లోకి వరద నీరు ప్రవహించడంతో కొన్ని ప్రాంతాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. కిటెంగెలాలోని అథి నదికి వరదలు రావడంతో ఆ చుట్టు ప్రక్కల ఉన్న జనం వరదల్లో బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. తిబా నదికి వరద పోటెత్తడంతో సమీప ప్రాంతాల్లోని ఇళ్లు, వ్యాపార సంస్థల్లోకి నీరు చేరింది. ఈ నది సమీప ప్రాంతాల్లో నివాసముండే 60 కుటుంబాల ప్రజలు నిరాశ్రయులయ్యారు.భారీ వర్షం కారణంగా అనేక ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. వరదల కారణంగా ఇప్పటి వరకూ 38 మంది ప్రాణాలు కోల్పోయారని కెన్యా రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు. అనేక ప్రాంతాల్లో పంటలు నీట మునగగా..పెద్ద ఎత్తున పశువులు మరణించాయని అధికారులు వెల్లడించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

# అరుణాచల్ ప్రదేశ్ లో భారీగా పొంగిపొర్లుతున్న వరద నీరు

## విరిగిపడ్డ కొండచరియలు.. కొట్టుకుపోయిన రహదారులు

హున్లీ, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):



గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా అరుణాచల్ ప్రదేశ్ అతలాకుతలమైతుంది. నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ఎక్కడ చూసినా కూడా అరుణాచల్ ప్రదేశ్ లో వరద నీరు భారీగా పొంగిపొర్లుతుంది. కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో రహదారి కొట్టుకుపోయింది. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. అరుణాచల్ ప్రదేశ్ లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. తాజాగా చైనా సరిహద్దు జిల్లాలో భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో దిబాంగ్ వ్యాలీతో రహదారి కనెక్టివిటీకి అంతరాయం ఏర్పడింది. జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా బుధవారం జాతీయ రహదారి-33పై హున్లీ మరియు అనిని మధ్య భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. కొండచరియలు విరిగిపడడంతో రహదారిపై కొంత భాగం కొట్టుకుపోయి పెద్ద గుంత ఏర్పడింది.విషయం తెలుసుకున్న ఎన్ హెచ్ఐడీసీఎల్ సిబ్బంది హైవే మరమ్మతు పనుల చేపట్టేందుకు చర్యలు చేపట్టారు. ఈ ఘటన వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, అత్యవసర సేవలు, నిత్యావసర వస్తువులకు సంబంధించి ప్రస్తుతం ఎలాంటి అంతరాయం లేదని అధికారులు చెప్పారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం ట్రావెల్ అడ్వైజరీని విడుదల చేసింది. రహదారి పనుల పునరుద్ధరణ కోసం మూడు రోజుల సమయం పడుతుందని తెలిపింది. అయితే, జాతీయ రహదారి-33 దిబాంగ్ వ్యాలీ జిల్లా ప్రజలకు, ఇటు ఆర్మీకి చాలా కీలకంగా ఉంది.

# రఫాలో హమాస్ బలగాలపై దాడికి సన్నద్ధం

## పాలస్తీనా పౌరులను తరలించేందుకు సైన్యం ఏర్పాట్లు

గాజా,ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):



ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ గాజా స్ట్రిప్‌లోని రఫా ప్రాంతంలో తమ ఉనికిని తీవ్రతరం చేశాయి. ఇది సంభావ్య భూ దండయాత్రను సూచిస్తుంది. మానవతా సంక్షోభం గురించి ప్రపంచ హెచ్చరికలు ఉన్నప్పటికీ, ఇజ్రాయెల్ దళాలు దక్షిణ గాజా స్ట్రిప్‌లోని రఫా నగరంలో గ్రౌండ్ ఆపరేషన్‌తో ముందుకు కదులుతున్నాయి. రఫాలోని హమాస్ బలగాలపై ఊహించిన దాడికి ముందే పాలస్తీనా పౌరులను తరలించేందుకు సైన్యం ఏర్పాట్లు చేస్తోంది. ఒక సీనియర్ ఇజ్రాయెల్ రక్షణ అధికారి ఈ పురోగతిని ధృవీకరించారు, రఫాను స్వాధీనం చేసుకోవడానికి అవసరమైన అన్ని సన్నాహాలు పూర్తయ్యాయని, ఆపరేషన్ ప్రారంభించడానికి ప్రభుత్వ ఆమోదం కోసం వేచి ఉందని పేర్కొంది. ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వ ప్రతినిధి మాట్లాడుతూ, ఇజ్రాయెల్ రఫాలో గ్రౌండ్ ఆపరేషన్‌తో "ముందుకు వెళు తోంది". కానీ ఎటువంటి సమయపాలన ఇవ్వలేదు. వ్యూహాత్మక సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందిన ఎలైట్ నహాల్ బ్రిగేడ్ వ్యూహాత్మకంగా మోహరించినట్లు స్థానిక మీడియా నివేదించింది. %ఖూ%, పాశ్చాత్య మిత్రదేశాల నుంచి అభ్యంతరాలు ఉన్నప్పటికీ, ఇజ్రాయెల్ రక్షణ మంత్రిత్వ శాఖ రఫాలో నహాల్ బ్రిగేడ్ కదలికను సులభతరం చేయడానికి యుఫ్తా ఆర్మర్డ్ బ్రిగేడ్, కార్మేలీ పదాతిదళ బ్రిగేడ్‌తో సహా కీలకమైన బ్రిగేడ్‌లను సమీకరించింది. ఈ చర్య హమాస్‌కు కీలకమైన సెంట్రల్ గాజా, ఖాన్ యూనిస్‌లలో కార్యకలాపాలలో బ్రిగేడ్ ముందస్తు ప్రమేయాన్ని అనుసరించింది. నహాల్ బ్రిగేడ్ నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నందున, భూదాడిని ప్రారంభించడానికి ఇజ్రాయెల్ ప్రభుత్వం రాజకీయ నిర్ణయం కోసం వేచి ఉంది.రఫాపై దాడి ఫలితంగా సంభావ్య పౌర, శరణార్థుల సంక్షోభాలపై ఆందోళనలను పరిష్కరించడానికి ఉన్నత-స్థాయి ఇజ్రాయెల్ అధికారులు ఈజిప్టు సహచరులతో నిమగ్నమయ్యారు. ఈజిప్ట్ ప్రెసిడెంట్ ఎల్-సిసీ, %ఖూ% విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇద్దరూ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు హమాస్‌కు వ్యతిరేకంగా విస్తృత సంఘర్షణలో రఫా ఆపరేషన్ ప్రాముఖ్యతను నొక్కిచెప్పాయి. ప్రధాన మంత్రి నెతన్యాహు రాబోయే గ్రౌండ్ ఆపరేషన్ అవసరాన్ని నొక్కి చెప్పారు. కానీ ఈ గ్రౌండ్ ఆపరేషన్ నిర్దిష్ట కాలాన్నిబహిర్గతం చేయలేదు.

# పాట్నారైల్వే స్టేషన్ సమీపంలో భారీ అగ్నిప్రమాదం

## సిలిండర్ పేలినట్లు ప్రాథమికంగా నిర్ధారణ - ప్రమాదంలో ఆరుగురు మృతి



పాట్నా,ఏప్రిల్25 (ప్రజా మంటలు): పాట్నా జంక్షన్ రైల్వే స్టేషన్ సమీపంలోని హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ప్రాథమికంగా సిలిండర్ పేలుడు అగ్నిప్రమాదానికి కారణమని తెలుస్తోంది. పాట్నా జంక్షన్ రైల్వే స్టేషన్‌కు సమీపంలోని ఓ హోటల్‌లో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో కనీసం ఆరుగురు మరణించారని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నందున 20 మందికి పైగా ప్రజలను సురక్షితంగా చేర్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న హోంగార్డు, ఫైర్ సర్వీసెస్ డీజీ శోభా ఓహత్కర్ విలేకరులతో మాట్లాడుతూ, "మేము 16,000 కంటే ఎక్కువ హోటళ్లలో ఫైర్ ఆడిట్ చేసాము. అది ఇంకా కొనసాగుతోంది, వారికి ఫైర్ ఆడిట్‌లో నిర్దిష్ట సూచనలు ఇచ్చాము. కొందరు అనుసరించారు.. కొందరు నిర్లక్ష్యంతో సూచనలను పాటించరు.. ఇది ప్రాథమికంగా, సిలిండర్ పేలుడు కారణంగా మంటలు చెలరేగినట్లు కనిపిస్తున్నాయి." "మేము మంటలను అదుపులోకి తెచ్చాము, దీని గురించి ఉదయం 11 గంటలకు సమాచారం అందింది. సరైన విచారణ ద్వారా ఖచ్చితమైన కారణం కనుగొని.. తగిన చర్యలు తీసుకుంటాము" అని చెప్పారు.

# జేఎంఎం అభ్యర్థిగా కల్పనా సోరెన్

## ఎన్నికల బరిలోకి హేమంత్ సోరెన్ సతీమణి

గాండే,ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):



సార్వత్రిక ఎన్నికల వేళ జార?ండ్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సతీమణి కల్పనా సోరెన్ పొలిటికల్ ఎంట్రీ ఇస్తున్నారు. ఇప్పటి వరకు తెర వెనుక రాజకీయాలు నడిపించిన ఆమె.. ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి అరంగేట్రం చేస్తున్నారు. జార?ండ్‌లో గాండే అసెంబ్లీ నియోజకర్గం ఖాళీ అయింది. ఈ అసెంబ్లీ స్థానానికి మే 20న ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే అధికార జేఎంఎం అభ్యర్థిగా కల్పనా సోరెన్ పేరును ఆ పార్టీ ప్రకటించింది. దీంతో ఆమె బైపోల్ ఎన్నిక ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. గాండే నియోజకవర్గ ఎమ్మెల్యే సర్ఫరాజ్ అహ్మద్ తన శాసనసభ్యత్వానికి రాజీనామా చేశారు. డిసెంబర్ 31, 2023 నుంచి ఈ స్థానం ఖాళీగా ఉంది. తాజాగా దీనికి బైపోల్ ఎలక్షన్ కోసం ఈసీ నోటిఫికేషన్ ఇచ్చింది. జేఎంఎం నుంచి కల్పనా సోరెన్ బరిలోకి దిగితే.. బీజేపీ నుంచి దిలీప్ కుమార్ వర్మ పోటీ చేస్తున్నారు. మే 20న ఇక్కడ ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. ఇదిలా ఉంటే మనీలాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. దీంతో ఆయన జైలుకు వెళ్లారు. జైలుకు వెళ్లే తరుణంలో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అయితే ఆయన స్థానంలో భార్య కల్పనా సోరెన్ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని అంతా భావించారు. కానీ చివరిలో రివర్స్ కొట్టింది. ఆమె తోటి కోడలు సీతా సోరెన్ తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో ఈ కార్యక్రమానికి బ్రేక్ పడింది. హేమంత్ సోరెన్ స్థానంలో చంపయ్ సోరెన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.ఇదిలా ఉంటే ఇటీవల ఇండియా కూటమి ఢిల్లీలో చేపట్టిన మహార్యాలీ కార్యక్రమంలో కల్పనా సోరెన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర వైఖరిపై ధ్వజమెత్తారు. ఢిల్లీలో పర్యటనలో భాగంగా సీఎం కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్‌ను.. సోనియాగాంధీని కల్పనా సోరెన్ కలిశారు.

# అమెరికా మానవహక్కుల నివేదికపై భారత్ ఆగ్రహం

## తీవ్ర పక్షపాతంతో కూడుకున్నదని వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్25 (ప్రజా మంటలు):



దేశంలో మానవహక్కుల పరిస్థితులపై అమెరికా స్టేట్ డిపార్ట్మెంట్ ఇచ్చిన నివేదికపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గతేడాది మణిపూర్ హింస చెలరేగిన తర్వాత ఆ రాష్ట్రంలో గణనీయమైన మానవహక్కుల ఉల్లంఘనలు జరిగాయని నివేదిక పేర్కొంది. అయితే, దీనిపై తీవ్రంగా స్పందించిన భారత్.. ఇది తీవ్ర పక్షపాతంతో కూడుకున్నదని, భారత్‌పై సరైన అవగాహన లేదనే విషయాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొంది. గురువారం విదేశాంగ మంత్రిత్వశాఖ వారపత్రిక మీడియా సమావేశంలో మీడియా అడిగిన ప్రశ్నకు.. అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ, "ఈ నివేదిక తీవ్ర పక్షపాతంతో కూడుకున్నది మరియు భారతదేశంపై చాలా తక్కువ అవగాహనను ప్రతిబింబిస్తుంది. మేము దీనికి ఎటువంటి విలువ ఇవ్వము మరియు మీరు కూడా అలాగే పరిగణించండి" అని ఆయన అన్నారు. ఇటీవల విడుదలైన '2023 కంట్రీ రిపోర్ట్స్ ఆన్ హ్యూమన్ రైట్స్ ప్రాక్టీసెస్: ఇండియా' నివేదికలో అమెరికా ఈ ఆరోపణల్ని చేసింది. మణిపూర్‌లోని మెయితీ, కుకీ కమ్యూటీల మధ్య జాతి వివాదం 'మానవహక్కుల ఉల్లంఘనకు' దారి తీసిందని పేర్కొంది. ఈ ఘటనను ప్రధాని నరేంద్రమోడీ సిగ్గుచేటని అభివర్ణించి, చర్యలు తీసుకోవాలని కోరినట్లు కూడా నివేదిక పేర్కొంది. ఇదే కాకుండా ఈ నివేదికలో జమ్మూ కాశ్మీర్‌లో పలువురు జర్నలిస్టులు, మానవహక్కుల నేతలను విచారించారనే పలు రిపోర్టులు తమ వద్ద ఉన్నాయని పేర్కొంది. గతంలో పలుమార్లు దేశంలో మానవహక్కులు తీవ్రంగా ఉల్లంఘించబడుతున్నాయని అమెరికా రిపోర్టులు ఇచ్చింది. ప్రతీసారి కూడా భారత్ దీనిని తీవ్రంగా తప్పుబడుతూనే ఉంది. గతేడాది ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణ తలెత్తింది. మెజారిటీ మైయిటీ, కుకీ వర్గాల మధ్య అల్లర్లు చెలరేగాయి. తమకు కూడా ఎస్టీ హోదా ఇవ్వాలని మైయిటీ వర్గం కోరడాన్ని కుకీలు వ్యతిరేకించారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ ఘర్షణల్లో పలువురు మరణించారు. చాలా మంది ప్రజలు తమ సొంత ప్రాంతాలను వదిలివేరే ప్రాంతాలకు వెళ్లారు. అయితే, ఈ రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్నాయి.

# బీజేపీ అబద్ధాలు చెబుతుంది

## కాంగ్రెస్ మేనిఫెస్టోకు బీజేపీ భయపడుతోంది

## కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మెన్ పి చిదంబరం

న్యూఢిల్లీ, ఏప్రిల్25 (ప్రజా మంటలు):



కాంగ్రెస్ మేనిఫెస్టోను చూసి బీజేపీ భయపడుతోందని కాంగ్రెస్ నేత పి.చిదంబరం ఇవాళ (గురువారం) అన్నారు. మోడీ హామీల జాడ ఎక్కడా లేదని, బీజేపీ అబద్ధాలు చెప్పడం, వక్రీకరించడం, దుర్వినియోగం చేయడం వంటి చర్యలకు పాల్పడుతోందని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీకి పి చిదంబరం ఛైర్మన్‌గా ఉన్నారు. ఈ సందర్భంగా పి.చిదంబరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ మేనిఫెస్టో దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, యువత, మహిళల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోందని పేర్కొన్నారు. ఇక, మా మేనిఫేస్టోలో అసలు ఆస్తి పంపిణీ, వారసత్వ పన్ను గురించి ప్రస్తావించలేదన్నారు. 1985లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టేట్ డ్యూటీని రద్దు చేసిందని వివరించారు.ఇక, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని పి. చిదంబరం తెలిపారు. దేశ జీడీపీ వేగంగా వృద్ధి చెందేందుకు దారి తీసే విధానాలను రూపొందిస్తామన్నారు. ప్రజా సంక్షేమం అంటే పేద, మధ్యతరగతి వర్గాల ఆదాయం పెంచాలన్నారు. బీజేపీ తప్పుడు ప్రకటనలు, అబద్ధాలతో ప్రజలను రెచ్చగొడుతుందన్నారు. దేశాన్ని విభజించేందుకు బీజేపీ చేస్తున్న కుట్రను ప్రజలకు గమనిస్తున్నారని ఆయన ఆరోపించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రజల ఆస్తులు లాక్కుంటుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆరోపించారు.

# జనతా పార్టీ లాంటి ఊపేదీ ?

తొలిదశ పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి. రెండోదశకు శుక్రవారం పోలింగ్ జరుగనుంది. మరో ఐదు దశల్లో పార్లమెంట్ ఎన్నికలు ముగిసిపోనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. అయితే ఇప్పటికీ ప్రచారంలో బిజెపియే ముందున్నది. తరవాత కాంగ్రెస్ కనిపిస్తోంది. అయితే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పడ్డ ఇండియా కూటమి ఎక్కడా బలంగా ప్రచారం చేసినట్లుగా కనిపించడం లేదు. జనతా పార్టీ హయాంలో వచ్చిన ఊపు రావడం లేదు. ఐక్యతో బలం కనిపించడం లేదు. ఈ క్రమంలో రానున్న ఐదు దశల్లో అయినా ఉమ్మడిగా ప్రచారం చేస్తేనే ప్రజల్లో కొంత మార్పు కానరావచ్చు. అలాగే సమస్యలపై ప్రజలకు జాతీయ స్థాయిలో స్పష్టమైన హామీ కూడా దక్కగలగాలి. అప్పుడే విపక్ష కూటమిని ప్రజలు నమ్ముతారు. జాతీయ రాజకీయాల్లో మార్పుతీసుకుని వచ్చి..మోడీకి వ్యతిరేకంగా గంట కట్టాలని ప్రయత్నాలు ప్రారంభించిన నితీశ్ కుమార్ మళ్లీ మోడీ గూటికే చేరారు. ఇండియా కూటమిని స్థాపించినా పెద్దగా ప్రభావం చూపలేకపోతోంది. తాజాగా అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్ కలసికట్టుగా బయలుదేరారు. అయితే అంతా ఇండియా కూటమికి తలూపి ఒకే అన్నారు. ఇండియా కూటమి ఏర్పాటయ్యింది. ఎక్కడా కూటమి తరపున ప్రచారం ఉమ్మడిగా నిర్వహించడం లేదు. కేవలం ఎవరికి వారు వారి పార్టీ గురించి మాత్రమే ప్రచారంలో చేసుకోవ డంతో ప్రజల్లో కూడ అయోమయం కనిపిస్తోంది. కాంగ్రెస్ వేరు..మిగతా పార్టీలు వేరన్న అభిప్రాయం ఉంది. ఇప్పటికే తొలిదశ పోలింగ్ ముగిసింది. రెండోదశ పోలింగ్ శుక్రవారం జరగ బోతున్నది. ఈ క్రమంలో కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు ఉమ్మడిగా ప్రచారం నిర్వహించిన దాఖలాలు లేవు. గట్టిగా పోరాడలేక చతికిల పడుతున్నారు. ఈ క్రమంలోమోడీ విసురుతున్న సవాళ్లకు ధీటుగా జవాబు చెప్పడంతో పాటు దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది వారివద్ద ఖచ్చితంగా సమాధానం లేకుండా పోయింది. అధికారంలోకి వస్తే ఇప్పుడు సమస్యలను ఎలా అధిగమిస్తారో ప్రజలకు సరిగ్గా వివరణ ఇవ్వలేక పోతున్నారు. అంతెందుకు వయనాడ్‌లో రాహుల్‌పై సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి అన్నీరాజా పోటీ చేయడం ద్వారా ఎలాంటి సంకేతాలు పంపుతున్నామని గుర్తించడం లేదు. మోడీని ఢీకొనేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ఇది పెద్ద విఘాతంగానే చూడాలి. కలసి నడుద్దామని ఒక్కరూ పట్టుదలగా ఉన్నట్లుగా కనబడడం లేదు. మోడీని పడగొట్టడమెలా..అంటూ తొడగొడుతన్న పార్టీల్లో జాతీయ ఐక్యత కానరావడం లేదు. జాతీయ విధానాలు ప్రకటించడం లేదు. పదేళ్ల పాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ పార్టీ కూడా తమ జాతీయ విధానం ఏమిటో ప్రకటించడం లేదు. వారు కులగణనపైనే తమ ప్రధాన దృష్టి సారించారు. మరోవైపు రాహుల్ తమ ప్రధాని అభ్యర్థి అని కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోంది. ఇది కూడా మిగతా పార్టీలకు కొంత ఇబ్బందిగా ఉండొచ్చు. మోడీని గద్దె దించాలంటే రాజకీయా పార్టీల్లో ఐక్యత అవసరం అని గుర్తించడం లేదు. ప్రాంతీయ పార్టీల నేతలు ఎవరి స్వార్థం వారు చూసుకుంటున్నారు. కలసి నడవాల్సిన సమయంలో నితీశ్ కాడిపడేసి వెళ్లిపోయాడు. కాంగ్రెస్ బలహీన పడడంతో ఆ బాధ్యతను విపక్ష ప్రాంతీయ పార్టీలు చేపట్టాల్సి ఉంది. కానీ చేపట్టడం లేదు. సమస్య ఎక్కడ వచ్చిందంటే..ఎవరు ముందుకు వచ్చినా ముందుగా ప్రధాని ఎవరన్న చర్చ తెరపైకి తెస్తున్నారు. దీంతో విపక్షాల్లో ఐక్యత కానరావడం లేదు. దీనికి కారణం కూడా లేక పోలేదు. కేవలం ప్రధాని పదవిని ఆశిస్తున్న వారంతా జట్టు కట్టడంలో వెనకబడి పోతున్నారు. ప్రజలపై దొంగప్రేమ నటిస్తున్న వారికి కలసికట్టుగా పోరాటం చేయాలన్న సంకల్పం ఉండడం లేదు. ఎన్నికల దశలో కూడా మోడీకి గట్టి పోటీ ఇవ్వడం లేదన్న వాదనలు ఉన్నాయి. అందుకే గట్టిగా, ధృడచిత్తంతో కలసికట్టుగా బయలు దేరడం లేదు. అన్ని పార్టీల నేతలకు సొంత ఎజెండాలు ఉన్నాయి. దీంతో ఎవరికి వారు బిగుసుకుని కూర్చుంటున్నారు. మోడీకి కూడా ఇదే కలసివస్తోంది. దీనిని రాజకీయ పార్టీల నేతలు ముందుగా గమనించాలి. మోడీని పడగొట్టాలను కుంటున్న పార్టీల వారు..ఆయా రాష్ట్రాల్లో తాము ప్రజలకు ఏం చేస్తున్నామో ఆలోచించాలి. ఏ మేరకు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామో అన్న ఆత్మవిమర్శ చేసుకోవాలి. నగదు బదిలీ కార్యక్రమాలు తప్ప అభివృద్ధి కార్యాక్రమాలపై ఆయాపార్టీలకు చిత్తశుద్ధి లేదు. దేశాన్ని ఎలా ముందుకు నడిపించాలన్న ధ్యాస లేదు. ఎంతసేపు కేంద్రం ఏం పెట్టిందన్న ధోరణిలో పాలనచేస్తూ విమర్శలతో కాలం వెళ్లదీస్తున్నారు. దేశానికి కావాల్సిన ప్రత్యమ్నాయ మార్గాలను చూపలేకపోతున్నారు. పార్టీల్లో దూకకుడు వ్యవహారం తీసుకుని వచ్చి మోడీని దింపుదామన్న నమ్మకం కలిగిస్తున్నా..ఆచరణ సాధ్యం కావడం లేదు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఎట్టిపరిస్థితుల్లోనూ గెలవ కూడదని అన్ని పార్టీలకు కూడా బలంగానే ఉంది. కేంద్రంలో ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రాకూడదని అంతా పట్టుబడుతున్నారు. కేంద్రంలో ఆ పార్టీని ఓడించేందుకు రాష్ట్ర స్థాయిలో బీజేపీని వ్యతిరేకించే పార్టీలు పరస్పరం రాజీ పడాల్సిన అవసరం ఉంటుంది. రాష్ట్రాల్లో తమ అధికారం పదిలంగా ఉండాన్న ధ్యాస తప్ప ప్రాంతీయ పార్టీలకు మరోటి కానరావడం లేదు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న వేళ వివిధ అంశాలపై చర్చ జరిగేలా చేయాలి. అవే అంశాలనుప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి. మరో ఐదు దఫలాల ఎన్నికలు జరగాల్సి ఉంది. ప్రజల్లో వివిధ అంశాలపై ఏకాభిప్రాయం తీసుకుని రావాలి. జనతా ప్రయోగం లాంటి కదలిక తీసుకుని రావాలి. అప్పుడే ప్రజల్లో ఓ ప్రత్యమ్నాయం ఉందన్న స్ఫురణ కలుగుతుంది. కాంగ్రెస్‌తోనో, మరో పార్టీతో రాజకీయ విభేదాల కారణంగా జాతీయ స్థాయిలో అన్ని పార్టీలు బీజేపీని వ్యతిరేకించే కూటమి ఏర్పాటులో ముందుకు రావడం లేదు. దీంతో ఐక్యత పక్రియకు విఘాతం కలుగు తోంది. నిజానికి మోడీని దించాలను కుంటున్న నేతలు ఇప్పటికీ ఏకాభ్రిప్రాయానికి రాలేదు. అసలు ఆయా పార్టీల్లో ఏం జరుగుతుందో తెలియక పార్టీ శ్రేణులు తికమకపడుతున్నారు. అలాగే ప్రధాని మోడీపైన ప్రజల్లో వ్యతిరేకత లేదనడానికి లేదు. అలాగని విపక్షాలపైనా ప్రజలకు ప్రేమలేదు. కాబట్టి మోడీకన్నా బెటర్ అన్న చర్చ వస్తే తప్ప ప్రజలు ఎవరినీ నమ్మరు. ఈ విషయాన్ని విపక్షాలు గుర్తించి ముందుకు సాగితేనే సఫలం అవుతారు.

## "డబ్బు ఎవరికీ ఊరకనే రాదు"



కన్న ఎంతో ఉషారుగా సాయంత్రం పాఠశాల నుండి ఇంటికి వచ్చాడు."అమ్మ నీకో విషయం చెప్పాలి,రా" అంటూ పిలిచాడు. చెప్పమన్నది అమ్మ, "ఈ రోజు మా పాఠశాలకు పోస్ట్ ఆఫీస్ వాళ్ళు వచ్చారు. పిల్లలందరికీ కిడ్డీ బ్యాంక్ గురించి చెప్పారు, మా దగ్గర ఉన్న ఇంట్లో ఇచ్చిన చిల్లరను పొదుపు చేయొచ్చని చెప్పారు"అన్నాడు .

అందుకు వెంటనే అమ్మ "మంచి పనే కదా , తప్పకుండా అందులో చేరు , పొదుపు మనకు చాలా మంచిది"అన్నది.

అమ్మ చెప్పిన మాటకు సంతోషంతో తన పని తాను చేసుకుంటూ , పాఠశాలలో ఇచ్చిన ఇంటి పని చేయడానికి సిద్ధమయ్యాడు.

రాత్రి అందరూ కలసి భోజనం చేయడం అలవాటు, అప్పుడు నాన్న, అమ్మతో "ఈ రోజు మా ఫ్యాక్టరీకి ఒక వ్యక్తి వచ్చాడు, తను ఒక మంచి పొదుపు పథకం గురించి చెప్పాడు" అన్నాడు.

ఏంటది అని అడిగింది అమ్మ , తనకేమీ అర్థం కాకపోయినా వినడం మొదలు పెట్టాడు కన్న .

"వచ్చిన వ్యక్తి ఒక సంస్థలో పనిచేస్తున్నాడు.వాళ్ళ సంస్థ వాళ్ళు మన లాంటి మధ్య తరగతి వాళ్ళ దగ్గర నెల నెలా కొంత మొత్తం కట్టించుకొని పది సంత్స రాల తరువాత రెట్టింపు సొమ్ము ఇస్తారట ,భలే ఉంది కదా" అన్నాడు.

"అదేం వద్దు ఇవన్నీ మంచిది కాదు, ఆలోచన మానేయండి "అంది అమ్మ. అమ్మ ఎప్పుడూ మంచి మంచి సలహాలు ఇస్తుంది, కాబట్టి ఇంట్లో అందరం అమ్మ చెప్పినట్లు వింటాం.

ఎవరి పాటికి వాళ్ళు పడుకోవడానికి సిద్ధమయ్యారు. అమ్మ అంటూ మెల్లగా పక్కన కూర్చున్నాడు కన్న, తనలో ఏదో అడగాలన్న తపన కనపడుతోంది.

"ఏమైనా అడగాలా కన్న "అంది అమ్మ.

"అమ్మ..... అది సాయత్రం నేను ఒక పొదుపు పని గురించి చెబితే, చాలా మంచిది అని చెప్పావు.కానీ నాన్న నాకన్నా మంచి పొదుపు పథకం గురించి చెబితే మాత్రం వద్దాన్నవు , ఎందుకు?" అన్నాడు.

అతడి ప్రశ్న కు ముచ్చట పడ్డ అమ్మ "నీకు నాన్న చెప్పింది ఎలా మంచిది అనిపించింది " అని అడిగింది.

వెంటనే అమ్మ తన అభిప్రాయం అడిగినందుకు ముచ్చట పడి " అమ్మ నేను చిల్లర దాచే చోట ఎటువంటి మొత్తము అదనంగా ఇవ్వరు , కానీ నాన్న చెప్పిన చోట రెట్టింపు ఇస్తారు, రెండింటికీ ఎంత తేడా అందుకే నాన్నది బాగుంది "అన్నాడు.

కన్న మాటలకు ముచ్చట పడ్డ అమ్మ" నేను నిన్ను ఒకటి అడుగుతా చెబుతావా ?" అంది.

అడగమంటూ తల ఊపాడు కన్న .

"నేను నీకు ఒక కథ చెప్పాను, దాని నుండి ఒక నీతి కూడా చెప్పాను , ఏంటది ?" అంది అమ్మ.

"ఓ.. అదా....మంచి ఎప్పుడూ నిదానంగా వ్యాపిస్తుంది అని, చెడు చాలా త్వరగా వ్యాపిస్తుంది అని చెప్పావు. అంటే మంచి వాడు అనిపించుకోవడానికి చాలా సమయం పడుతుంది, కానీ చెడ్డ వాడు అనిపించుకోవడం చాలా సులభం కదూ..!" అన్నాడు.

"అవును చాలా బాగా చెప్పావు. మరి ఇప్పుడు నువ్వే చెప్పు నీవు దాచిన దానికి కొద్ది మొత్తంలో మాత్రమే వడ్డీ ఇస్తారు. కానీ నాన్న కు చెప్పిన వారు ఎక్కువ మొత్తం ఇస్తామన్నారు, ఏది నిజమైనది చెప్పు" అంది అమ్మ.

అవును కదూ అని ఆలోచనలో పడ్డాడు కన్న.

"ఎప్పుడు కూడా డబ్బు ఊరకనే పెరగదు, దానికి సరైన సమయంలో, పద్దతి వుంటుంది తెలుసుకొని మాసలు కోవాలి "అంది అమ్మ.

అమ్మ చెప్పిన మాటలు కన్నాను బాగా ఆకట్టుకున్నాయి. ఎక్కడ పొదుపు చేయాలి , ఏమి చూసి ఆలోచించాలి అన్నది బాగా తెలుసు కున్నడు. మరుసటి రోజు ఇదే విషయాన్ని మాష్టారు గారితో కూడా పంచుకున్నాడు."డబ్బు ఎవరికీ ఊరకనే రాదు" అన్నది నిజమే కదా అనుకున్నడు.

**సింగంపల్లి శేష సాయి కుమార్**
**రాజంపేట, 8639635907**




### కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ ప్రయిబ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

# స్థూలకాయం కూడా జబ్బే

## దాంతో గుండెపోటుకు అవకాశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** స్థూలకాయుల్లోనే గుండెపోట్లు అధికమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనిని గుర్తించి సరిదిద్దుకోవాలని సూచిస్తున్నారు. ముందుగా స్థూలకాయాన్ని వ్యాధిగా పరిగణించాలి. దీని ప్రభావం గుండెపై ఉంటుంది. గుండెపై కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అటువంటి పరిస్థితిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు. గుండె ఆరోగ్యం దెబ్బ తింటే శ్వాస వ్యవస్థ పాడై, శ్వాస పీల్చుకోవడంలో అనేక ఇబ్బందులు పడతారు. గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల ధమనుల్లో ఇబ్బందులు ఏర్పడతాయి. స్థూలకాయం వలన శరీరం బరువు పెరగడంతో కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడతారు. బరువులు ఎత్తినప్పుడు కీళ్లలో నొప్పి మొదలవుతుంది. శరీర బరువు మరింత పెరిగితే, అప్పుడు కీళ్ళపై భారం పడుతోంది. కీళ్లు, పాదాల ఆరోగ్యం చెడిపోకుండా మొదటి నుంచి బరువు అదుపులో ఉంచుకోవాలి.శరీర కొవ్వును ఖచ్చితంగా కొలవడం చాలా కష్టం. బాడీ మాస్ ఇండెక్స్ (బి.ఎం.ఐ) ఆరోగ్యకరమైన బరువును నిర్ణయించడానికి ఒక ప్రసిద్ధమైన మార్గం. భారతదేశంలో బి.ఎం.ఐ 23 కంటే ఎక్కువ ఉంటే, అప్పుడు అధిక బరువుగా పరిగణిస్తారు. అయితే బి.ఎం.ఐ స్థాయి 30 కంటే ఎక్కువ ఉంటే అప్పుడు ఆ పరిస్థితిని ఊబ కాయం అంటారు. ఈ స్థూలకాయాన్ని తేలికగా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులకు గురవుతారు. వివిధ వ్యాధుల బారినపడే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరిస్తారు. శరీరంలోని ముఖ్యమైన అవయవాలు కిడ్నీ, కాలేయంలో కొవ్వు పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఈ కొవ్వు ఒక రకమైన ఒత్తిడిని సృష్టిస్తుంది. ఈ కారణంగా కిడ్నీ, కాలేయం పని తీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ అవయవాలు సరిగా పనిచేయలేవు. కొవ్వు పట్టిన కాలేయానికి తగిన చికిత్స చేయకపోతే కాలేయం విఫలమై ప్రాణాంతక పరిస్థితికి దారి తీస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఊబకాయం ఉన్నవారిలో తక్కువ స్పెర్మ్ ఉత్పత్తి అవుతుంది. పెరిగిన శరీరం. చక్కెర అధికంగా ఉత్పత్తి చేస్తూ మధుమేహం ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిల్లల్ని సాధ్యమైనంతవరకు ఆటల వైపు దృష్టి మళ్లించాలి. పెద్దవాళ్లువ్యాయామం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచిస్తున్నారు. అప్పుడే శరీరం అదుపులో పెట్టుకోగలమని అన్నారు.

# ఎపిలో ఉచిత పథకాల జోరు

## బటన్ నొక్కడంపైనే జగన్ ప్రచారం
## ఇదే అభివృద్ధిగా చిత్రీకరణ




**విజయవాడ, ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడంపై దేశ వ్యాప్తంగా అన్ని స్థాయిలలో చర్చ జరగాల్సి ఉంది. జగన్ తన చేతికి ఎముక లేదన్నట్లుగా చేస్తున్న పందేరాల వల్ల ఖజానా వట్టిపోయింది. ఎన్నికలకు ముందే ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టమని అధికారులను సిఎం జగన్ పదేపదే పురమాయించడం చూస్తే ఎంతగా అప్పుల్లో కూరుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు. హామీలు ఇచ్చిన నేతలు అధికారంలోకి వచ్చాక డబ్బులను పందేరం చేస్తూ అభివృద్ధిని కుంటుపడేస్తు న్నారు. దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో ఉచిత డబ్బు పంపిణీ అన్నది ఓ నినాదంగా మారింది. ఎపిలో జగన్ చేస్తున్న డబ్బుల పందేరం బహుశా దేశంలో ఎక్కడా ఉండదేమో. అధికారం కోసం రాజకీయ పక్షాలు బాధ్యతారహితంగా హామీలు గుప్పిస్తున్నాయి. రాష్ట్రాల్లో ఉచిత హామీలుకాని, ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు అనేకం చేస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదు. ఈ ఎన్నికల్లో ఇదే ప్రచారంగా జగన్ దూకుడు పెంచారు. మీ అందరి ఖాతాల్లో 58 నెలలుగా బటన్ నొక్కుతున్నానని చెబుతున్నారు. ప్రస్తుత రాజకీయాలతో పాటు, ఇతర వ్యవస్థలలో వేళ్లూనుకుంటున్న కులం, మతం, ప్రాంతీయ తత్వాలు దేశానికి చాలా ప్రమాదకరమని గుర్తించడం లేదు. కులం, డబ్బు, మతం, నేర స్వభావాలకు పెద్దపీట వేస్తున్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసే కన్నా అసాధ్యం అని నేతలు లేదా పాలకులు చెప్పలేక పోతున్నారు. నాయకులంతా నిర్దిష్టంగా చెప్పగలిగి ఉండాలి. అలాగే ఏ స్కీములు వృధా అయినవో వివరించాలి. అలాకాకుండా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న నేపథ్యంలో వాటిని గొప్పగా ప్రకటించుకోవడం సరికాదు. దీంతో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉంటుంది. రైతు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించడం ఏటా జరుగుతోంది. దీనిపై గతంలోనే ఆర్‌బిఐ ఓ మారు హెచ్చరించింది. వందల కొద్ది హామీలు ఇచ్చినప్పుడు వాటిని అమలు చేయగలమా లేదా అని అధికారంలోకి వచ్చివారు ఆలోచించడం లేదు. పార్టీతో తమకు ఏమి సంబంధం అని తప్పించుకోవచ్చు. కాని ఎన్నికల్లో ప్రచారం చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోరన్నది గుర్తించాలి. ఎపికి ప్రత్యేక హోదాపై ఇచ్చిన హామీ ఆచరణ సాధ్యం కాలేదు. దానిని కప్పిపుచ్చుకునేందుకు బిజెపి నానా తంటాలు పడింది. అది సాధ్యమైనదే అయితే కేంద్రం ఎందుకు ఇవ్వడం లేదన్నది ఆలోచన చేయాలి. తెలంగాణలో దళితులకు పదిలక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రకటించి చేతులెత్తేసింది. దీనిపై కెసిఆర్ ఆలోచన చేయలేదు. ఓటమి చెందినా ఇవే పథకాలను అమలు చేయడం లేదని నిలదీస్తున్నారు. అలాగని వారిని పక్కన పెట్టాలని కాదు..వారికి ఉద్యోగ, ఉపాధి కోసం ఆలోచన చేయాలి. కులం,మతం, చూడవద్దు, ప్రాంతం, పార్టీ అని చూడకుండా కార్యక్రమాలను మాత్రం ముందుకు తీసుకుని వెళ్లాలి. ఆయా సంక్షేమ పథకాలను గుదిబండగా కాకుండా అభివృద్ధికి ఆనవాళ్లుగా చేయాలి. ఒకప్పుడు ఎన్.టి.ఆర్. రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తానంటే అప్పటి ఇతర రాజకీయ పక్షాలు ఆయనను తీవ్రంగా విమర్శించాయి. అవే పార్టీలు దానిని కిలో రూపాయికే బియ్యంగా మార్చాయి. ఇది ప్రజలపై ఎంతటి భారాన్నిమోపుతుందో పాలకులు గమనించడం లేదు. ఇలాంటి పథకాలనుఏ పక్న పెట్టాలి. డబ్బుల పందురాన్ని పక్కన పెట్టి అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేయాలి. వనరులును ఉపయోగించి సంపద సృష్టించాలి. అప్పుడే దేశం బాగుపడగలదని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. ఉచిత పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీయవద్దన్నారు.

# కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాం

## హామీలపై కాంగ్రెస్ నేతలను నిదీయాల్సిందే - ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**నిజామాబాద్, ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ఎన్నికలయ్యే వరకు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను,మోడీని ప్రశ్నిస్తూనే ఉంటామని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కెసిఆర్ పాలన, మోడీ పాలనపై ప్రజల్లో చర్చ జరగాలన్నదే తమ లక్ష్యమని వేముల అన్నారు. వ్యవసాయానికి కెసిఆర్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందించిందని, ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు అందించలేక పోతున్నదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి గ్యాస్ రాయితీ తగ్గించి.. ఎరువులు, యూరియా ధరలు పెంచింద న్నారు. భాజపా సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రమూ బాగుపడ్డ దాఖ లాలు లేవన్నారు. రైతురాజ్యం రావాలని, దీని కోసం అందరూ కలిసిరావాలని కెసిఆర్ ఇచ్చిన పిలుపుతో ఇప్పుడు మళ్లీ చర్చ మొదలయ్యిందని అన్నారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. తెలంగాణలో రైతులకు ఇప్పుడు కష్టం వచ్చి పడిందని అన్నారు. గతంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల కారణంగా నీటి తీరువా లేదు. విద్యుత్తు చార్జీలు లేవు. ధాన్యం కూడా ప్రభుత్వమే కొన్నది. మిర్యాలగూడ యాత్రలో రైతులు కెసిఆర్‌ను ఎంతగా ఆదరించారో చూస్తే తెలిసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్‌పై పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. నిజామాబాద్ అబ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్త లను కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయకుండా ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్న తీరును నిలదీయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆశలు రేకెత్తించేలా అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని చెప్పిన కాంగ్రెస్..120 రోజులు దాటుతున్నా వాటి విషయంలో ఎక్కడ వేసిన అక్కడే గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. రైతురుణమాఫీ ఇప్పుడు ఆగస్టు 15 అని చెబుతున్నాడని, ఎన్నిసార్లు అబద్దాలు చెప్పుకుంటూ రైతులను ఆగం చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఏ ఒక్క హామీని సరిగ్గా అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలు కేసీఆర్ సైనికుల్లా పనిచేయాలని వేముల సూచించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరాలని సూచించారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని బాండ్‌పేపర్ రాసిచ్చి రైతులను మోసం చేసిన అర్వింద్.. ఇప్పుడు తనను కాదని, మోదీ ముఖం చూసి ఓటు వేయాలని కోరడం విడ్డూరమన్నారు. పసుపుబోర్డు, మద్దతు ధర ఇప్పిస్తానని మోసం చేసిన అర్వింద్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పకపోతే ఇంకా ఆగం చేస్తారని అన్నారు.

# విభజన హామీలపై కేంద్రం మోసం

## ప్రత్యేకహోదాపై ఎందుకు రాజీ పడాలి : గఫూర్

**కర్నూలు, ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఐదేళ్లు కాదు... పదేళ్లు ఇవ్వాలన్న బిజెపి మోసం చేసిందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్ గుర్తు చేశారు. ఎన్నికల్లో బిజెపి ఇచ్చిన హామీలపై నిలదీయాలన్నారు. ఈ హామీని నిలుపు కోవాలని డిమాండ్ చేశారు. బిజెపి కుళ్లు రాజకీయాలను నిలదీయాలన్నారు. దేశంలోనే రాయలసీమ వెనుకబడిన ప్రాంతమని, ఇటువంటి ప్రాంతానికి బుందేల్‌ఖండ్, కెబికె తరహా ప్యాకేజీలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఉమ్మడి పోరాటాల ద్వారా విభజన చట్టంలోని హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు. విభజన హామీలు, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, ప్రత్యేక హోదా సాధన కోసం కేంద్రాన్ని నిలదీయలేకపోతున్నారని మండిపడ్డారు. ఆంధ్రాకు జరిగిన అన్యాయం దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. అడగాల్సిన వారు అడగరని, ఇవ్వాల్సిన వారు ఇవ్వడం లేదని విమర్శించారు. పార్లమెంట్‌లో ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదన్నారు. ప్రత్యేక హోదా సాధనకు ఆషామాషీగా ధర్నాలు, ర్యాలీలు చేస్తే సరిపోదని పేర్కొన్నారు. సుదీర్ఘ పోరాటానికి సమయాత్తం కావాలని అన్నారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి వద్దకు, కేంద్ర హోం శాఖ మంత్రి వద్దకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా ఈ విషయంలో చిత్తశుద్ధిని ప్రదర్శించలేదన్నారు. తనకు 25 మంది ఎంపిలను ఇస్తే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి హక్కులన్నింటినీ సాధిస్తామని గత ఎన్నికల ముందు జగన్ చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు ఇదే విషయంలో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల్లో ఇదే ప్రచారం కావాలన్నారు.

## మట్టిలో మాణిక్యం "మద్ది శ్రీజ "

## ఇంటర్ ఎంపీసీ ఫలితాల్లో 467/470 మార్కులు

**భీమదేవరపల్లి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** తెలంగాణ ఇంటర్ ఫలితాలలో భీమదేవరపల్లి మండలం ములుకనూర్ (గట్ల నర్సింగాపూర్) గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబానికి చెందిన మద్ది కిషన్ కూతురు మద్ది శ్రీజ ఇంటర్ పరీక్షల్లో తన ప్రతిభను చాటుకుంది. ఇంటర్ ఫస్టియర్ లో అత్యధిక మార్కులు సాధించి తన సత్తా చాటింది. ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు 467 మార్కులు సాధించింది. ఇంగ్లీష్‌లో 100 కు 98, సంస్కృతంలో 99, మ్యాథ్స్ 1ఏలో 75, మ్యాథ్స్ 1బీలో 75, ఫిజిక్స్‌లో 60, కెమిస్ట్రీలో 60 మార్కులు వచ్చాయి. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని మద్ది శ్రీజపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది.



## చంద్ర రథం మీద కోలివు దిరిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి





**ఇల్లందకుంట ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** వైభవంగా శ్రీ సీతారామ చంద్ర స్వాముల వారు చంద్ర రథం మీద కోలువు దిరి భక్తులకు దర్శనమిస్తూ కోరిక కోరికలు తీర్చే ఇల్లందకుంట కోదండ రాముడు వెలాది భక్తులు శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దర్శనానికి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## మండల్ స్థాయి బూతు లెవల్ సమావేశంలో ప్రభుత్వ విప్ అడ్లూరి



**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలో ఓ ప్రయివేట్ పంక్షన్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన మండల్ స్థాయి బూతు లెవల్ కమిటీ సమావేశంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి పాల్గొన్నరు. ఈ సందర్భంగా బూత్ స్థాయి లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశ నిర్దేశనం చేశారు.

## ట్రాక్టర్ ట్రాలీ ఢీకొని వృద్ధురాలు మృతి



**భీమదేవరపల్లి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** మండల కేంద్రానికి చెందిన పోలు చంద్రమ్మ (91) బుధవారం సాయంత్రం భీమదేవరపల్లి లోని కస్టమర్ సర్వీస్ పాయింట్‌లో పెన్షన్ డబ్బులు తీసుకొని వస్తుం డగా ట్రాక్టర్ ట్రాలీ డీ కొట్టడంతో మృతి చెందారు. భీమదేవరపల్లి లోని వాటర్ ట్యాంకు వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్ ను డ్రైవరు సాత్రబోయిన బోయిన రాజేష్ అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా, అతివేగంగా ఒక్కసారిగా రివర్స్ తీయడంతో ట్రాక్టర్ వెనుక ఉన్న చంద్రమ్మకి ట్రాక్టర్ ట్రాలీ ఢీకొనటం వలన మృతు రాలు శరీరంపై బలమైన గాయాల అవ్వగా చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఏకశిలా ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా, చికిత్స పొందుతూ మృతి చెందిందని డాక్టర్లు తెలియజేశారు. మృతురాలి కుమారుడు పోలు నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ములకనూరు పిఎస్ పోలీస్ సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు.

## దేవస్థానంనకు వాటర్ కూలర్ బహూకరణ

**ధర్మపురి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానానికి భారతీయ జీవిత భీమా సంస్థ కరీంనగర్ డివిజన్ సౌజన్యంతో భక్తుల సౌకర్యార్థం చల్లని మంచినీరు అందించుటకు గాను వాటర్ కూలర్ దాదాపు సుమారు 50 , 000/- విలువ గల దానిని గురువారం సంబంధిత అధికారులు బహూకరించారు. దేవస్థానం పక్షాన శ్రీ స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అధికారులకు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు ముత్యాల శర్మ, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు రమణయ్య , అర్చకులు నంబి నరసింహ మూర్తి, సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్.వి. ప్రసాద్ రావు, మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్కె శ్రీనివాస్, స్థానిక బ్రాంచ్ మేనేజర్ ప్రేంసాగర్ రెడ్డి, ఎల్ఐసి సిబ్బంది, ఏజెంట్లు పాల్గొన్నారు. ఎల్ఐసి అధికారులకు ఈ సందర్భంగా దేవస్థానం ఈఓ శ్రీనివాస్ కృత్ఞతలు తెలిపారు.




## ప్రైవేట్ హాస్పిటల్ నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారులకు ఫిర్యాదు

**జమ్మికుంట ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** జమ్మికుంట పట్టణంలోని మమత హస్పటల్ లో తనకు జరిగిన అన్యాయం గురించి మమత హాస్పటల్ యాజమాన్యంపై జమ్మికుంట పట్టణానికి చెందిన లావణ్య భర్త రచ్చ రవికృష్ణ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ( డి ఎం హెచ్ ఓ) లకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే పేషెంట్ ప్రెగ్నెన్సీ పరిక్షకు వెళ్ళగా థైరాయిడ్ మరియు ఇతర టెస్టుల కోసం రక్తం షాంపిల్స్ ఇవ్వడం జరిగింది ఒక వారం రోజుల తరువాత రిపోర్ట్స్ వస్తాయని తెలిపారు. 06-04- 2024 రోజున రక్త నమూనాలు తీసుకున్నారు. వారం తరువాత హాస్పటల్ కు వెళ్ళి వైద్య సిబ్బందిని రిపోర్ట్స్ అడుగగా ఇంకా రాలేదని నిర్లక్ష్య సమాదానం చెప్పారు. ఇలా రోజు వెళ్లి అడుగగ ఇంకా రిపోర్ట్స్ రాలేదని చెప్పారు. తేది 24-04-2024 బుధవారం రోజున హాస్పటల్ కు వెళ్ళి హాస్పటల్ సిబ్బందిని రిపోర్ట్స్ గురించి ఎందుకు ఇలా తిప్పించుకుంటున్నారని అడగగా మీ రక్త నమూనాలు(షాంపిల్) మిస్ అయ్యాయని మళ్లీ రక్త నమూనాలు ఇవ్వాలని మళ్లీ టెస్టులకు పంపిస్తామని నిర్లక్యంగా వ్యవహరిస్తూ తమపై దురుసుగా ప్రవర్తించారు. పేద ప్రజలను టెస్టుల పేరుతో దోచుకుంటున్న మమత హాస్పటల్ పై చట్ట పరమైన చర్యలు తీసుకొని తనాకు జరిగిన అన్యాయానికి, న్యాయం చేయాలని బాధిత దంపతులు గురువారం జిల్లా కలెక్టర్, వైద్య అధికారికి ఫిర్యాదు చేశారు.



## దోమల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి

### ప్రపంచ మలేరియా దినోత్సవం - వెస్ట్ మారేడ్ పల్లిలో అవెర్నెస్ ప్రాగ్రాం

**సికింద్రాబాద్ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** అనేక రకాల వ్యాధులకు కారణమయ్యే దోమల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని, ఎంటమాలజిస్ట్ సిబ్బంది ఇచ్చే సూచనలను పాటించాలని జీహెచ్ఎమ్సీ అడిషన్ కమిషనర్ రవికిరణ్, జీహెచ్ఎమ్సీ చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు లు కోరారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని బేగంపేట సర్కిల్ పరిధిలోని వెస్ట్ మారేడ్ పల్లి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అవెర్నెస్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఇప్పటికే జీహెచ్ఎమ్సీ పరిధిలో ఎంటమాలజీ సిబ్బంది ఎంతో శ్రమకోర్చి దోమల నివారణకు నిరంతరాయంగా అనేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే ప్రాణాంతకమైన మలేరియా, డెంగ్యూ వ్యాధులను అరికట్టడంలో ఎంటమాలజీ సిబ్బంది ప్రధాన భూమిక పోషిస్తున్నారని చెప్పారు. చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ....1897 సంవత్సరంలో డాక్టర్ రోనాల్డ్రాస్ అనే మిలిటరీ వైద్యుడు ఆడ ఏనాఫిలస్ దోమద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని వివరించారు. 2008 సంవత్సరంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి 60 వ సమావేశంలో ప్రపంచంలో ప్రతి ఒక్క పౌరుడు మలేరియా వ్యాధిని ఏ విధంగా ఎదుర్కోవలనే అంశంపై అవగాహన కల్పించాలని ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవంగా గుర్తించారన్నారు. కార్యక్రమంలో బేగంపేట డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, సికింద్రాబాద్ జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ దుర్గాప్రసాద్, బేగంపేట సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ శ్రీనివాస్రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్లు ధనాగౌడ్, రాజేందర్ రెడ్డి, భూమేశ్, రవీందర్ రెడ్డి, డివిజన్ సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఓటరుగా నమోదైన వారు తప్పక ఓటు హక్కు వినియోగించుకోవాలి

### ఓటు అమూల్యమైనది డాక్టర్ ఎ. అశోక్

**జగిత్యాల ఏప్రిల్ 25 ( ప్రజామంటలు):** 18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆరిగెల అశోక్ కోరినారు. జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ల అవగాహన నిమిత్తమై స్వీప్ కార్యక్రమం లో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో రంగోలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను చైతన్యపరిచే వివిధ రకాల రంగవల్లులను విద్యార్థినులు కళాశాల ప్రాంగణంలో తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి కె. లక్ష్మీనారాయణ, శ్రీనివాస గౌడ్ మెప్మ ఏ.వో., జిల్లా యువజన క్రీడల అధికారి డాక్టర్ కె. రవికుమార్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి. అశోక్, డాక్టర్ డి. ప్రకాష్ మరియు కళాశాల అధ్యాపకులు ఏ లక్ష్మణ్, ఎన్. సందీప్, కే. వేణు, కే. సత్తయ్య, కే. శ్రీనివాస్, పి. తిరుమల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఇంటర్ ఫలితాలలో ఏ.కె.వి.ఆర్ విద్యార్థుల జయకేతనం

**భీమదేవరపల్లి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ముల్కనూర్ లోని ఏ.కే.వి.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో జయకేతనం ఎగరవేశారు. 2023-2024 విద్యా సం. వార్షిక పరీక్షలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సాధించిన ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్ వెల్లడించారు. ఎంపీసీ విభాగంలో బి. దీప్తి 947/1000, ఎం.ఎల్.టి విభాగంలో వైష్ణవి 889/1000, ..బైపీసీ విభాగంలో రజని 401/440, ఎం.ఎల్.టి విభాగంలో నేహా పర్వీన్ 467/500, ఏ.త్రివేణి 453/500, పి. లిఖిత 434/500, ఓం సాయి 416/500 అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు.



## విజ్ఞాన్ నెక్ట్ జెన్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**హుజూరాబాద్ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక విజ్ఞాన్ నెక్ట్స్ జెన్ పాఠశాలలో 2023- 24 అకాడమిక్ ఇయర్ ముగింపు వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అకాడమిక్ ఇయర్ ముగింపు సందర్భంగా ఫలితాలను తరగతుల వారిగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ 2023 - 24 సంవత్సరం పాఠశాలకు బాగా కలిసి వచ్చిందని, ఈ సంవత్సరం చేసిన ప్రతి వేడుకకు విజ్ఞాన్ తల్లిదండ్రులను ఆహ్వానించడం జరిగిందని ప్రతి కార్యక్రమంలో పెద్ద మొత్తంలో తల్లిదండ్రులు సంతోషంగా పాల్గొన్నారనీ తెలుపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విజ్ఞాన్ పాఠశాల అనుసరిస్తున్న లీడ్ కరికులం లో స్టేట్ టాపర్ గా నిలిచామని తెలియజేస్తూ, సంతోషం వ్యక్తం చేశారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో లీడ్ కరికులంలో భాగంగా ఆక్టివిటీ బేస్డ్ లర్నింగ్ నీ ఇంప్లిమెంట్ చేశామని, దీని ద్వారా మంచి ఫలితాలను సాధించామని అలాగే ప్రతి నెల, నెలవారి కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రోజున వెలువడిన ఇంటర్ ఫలితాలలో విజ్ఞాన్ పూర్వ విద్యార్థులు విజయ బాహుట ఎగరవేసిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. తదనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల విద్యార్థులను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## అమలు కానీ హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసింది కాంగ్రెస్

### వారి హామీలే వారి పార్టీకి ఉరితాడుగా మారుతుంది - పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే, జడ్పి చేర్మెన్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మోతే రోడ్డు లో జగిత్యాల పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎన్నికల ఇంచార్జి జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, ఎన్నికల ఇంచార్జి లోక బాపు రెడ్డి పాల్గొని దిశానిర్దేశం చేసినారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్ర పతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి నిజామాబాద్ పార్లమెంటు స్థానం బిఆర్ఎస్ పార్టీ గెలిచేలా చొరవ చేసుకోవాలి అని, కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం. కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుంది, పైరవీ కారులు నాయకులే పార్టీలు మారుతున్నారని కార్యకర్తలు కాదని అన్నారు. 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించిన పార్టీ బిఆర్ఎస్, ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చింది. కాంగ్రెస్ అమలు చేయని గ్యారెంటీలపై వాడవాడలా చర్చ పెట్టాలని అన్నారు. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజం, ప్రారంభంలో గులాబీ జెండాను చూసి నవ్విన ప్రజలే నేడు గులాబీ జెండాను గుండెకు హత్తుకున్నారు. కాంగ్రెస్ బిజెపి అబద్ధపు హామీలు మోసం చేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నాయి. బిజెపి ఎంపీ అరవింద్ కేసీఆర్ కేటీఆర్ కవితను తిట్టడమే ఎజెండాగా పెట్టుకున్నారు. నిజామాబాద్ పార్లమెంటు అభివృద్ధిని ఆయన మరిచారు. ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదు. అమలు కానీ హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసింది కాంగ్రెస్. వారి హామీలే వారి పార్టీకి ఉరితాడుగా మారుతుంది. బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారు.మళ్ళీ ఇంకో తప్పు చేయాలని ప్రజలు అనుకోవట్లేదు. జీవన్ రెడ్డి అరవింద్ ఇద్దరినీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారు. పార్లమెంటు ఎన్నికల్లో సైతం ప్రజలు తిరస్కరిస్తారు. శ్రీరాముని పేరు మీద రాజకీయం చేయడం బాధాకరం. శ్రీరాముడు అందరివాడు అన్ని వర్గాల ప్రజలు రామునికి పూజ చేస్తారు. బాజిరెడ్డి మంచి నాయకుడని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా 3 వేరు వేరు ప్రాంతాల నుండి గెలిచారని అన్నారు. నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిని గెలిపించు కోవడం ద్వారా, నిజమాబాద్ పార్లమెంట్ అభివృద్ధికి కావలసిన నిధులు తెచ్చుకోవచ్చు, తెలంగాణ రాష్ట్ర హక్కులపై, నిధులపై కేంద్రం తో పోరాటం చేయవచ్చు అని అన్నారు. తెలంగాణ ప్రజలకు అండ గులాబీ జెండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు ఓల్లెం మల్లేశం,దుమల రాజ్ కుమార్, నాయకులు దామోదర్ రావు, సమిండ్ల శ్రీనివాస్, సుధాకర్, యూత్ అధ్యక్షులు గిరి,మహిళ విభాగం అధ్యక్షులు కచ్చు లత, విద్యార్థి విభాగం యంఏ ఆరిఫ్, కార్మిక విభాగం తొలిప్రేమ శ్రీనివాస్, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## చిలకలగూడలో ఇద్దరు చిన్నారుల అదృశ్యం

### గంటల్లోనే చిన్నారుల ఆచూకీ కనిపెట్టిన పోలీసులు



**సికింద్రాబాద్ ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్ళిన ఇద్దరు చిన్నారుల అదృశ్యం కేసు చివరికి సుఖాంతమైంది. చిలకలగూడ ఎస్.ఐ పి.కిషోర్ కథనం ప్రకారం..చిలకలగూడ లోని తమ ఇంటి నుంచి గురువారం ఉదయం తనూజ(7), లక్షిత (4) అనే ఇద్దరు చిన్నారులు చిలకలగూడ ప్రధాన రహదారి నుంచి సీతాఫల్మండి వైపు వెళ్ళారు. దాంతో చిన్నారుల పేరేంట్స్ ఆందోళన చెంది పోలీసులను ఆశ్రయించారు. ఎస్.ఐ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రైమ్ కానిస్టేబుల్స్ నవీన్, శ్రీధర్, సుధీర్ లు సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా మెయిన్ రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్ళిన చిన్నారులు ఇద్దరు సీతాఫల్మండి ఫ్లై ఓవర్ కింద ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్ళి చిన్నారులిద్దరిని తీసుకొచ్చి , వారి పేరేంట్స్ కు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ పి. కిషోర్ మాట్లాడుతూ...తమ చిన్నారుల పట్ల పేరేంట్స్ జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు ఒంటరిగా బయటకు వెళ్ళకుండా చూడాలన్నారు. కనీసం తమ ఫోన్ నెంబర్లు, ఇంటి అడ్రస్ లను పిల్లలు గుర్తు పెట్టుకోనేలా చేయాలని సూచించారు. తప్పిపోయిన కొద్ది గంటల్లోనే చిన్నారులను పట్టుకొని, వారి పేరేంట్స్ కు అప్పగించిన చిలకలగూడ పోలీసులను పలువురు అభినందించారు.



# కోరుట్ల మండల బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం

## అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం పాల్గొన్న కాంగ్రెస్ నిజామాబాద్ ఎం.పి. అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన బూతు స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం చేయాలని అందుకు అనుగుణంగా బూతు కమిటీలను వేసుకోవాలని బూతు స్థాయి కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి వాటిని ప్రజలకు చేరవేయాలన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేసిన హామీలను ప్రజలకు వివరించాలని తెలిపారు గతంలో బీడీ కార్మికులకు పీఎఫ్ కట్ ఆఫ్ తో సంబంధం పెట్టి పెన్షన్లు ఇచ్చారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాకుండా ఎలాంటి ఆంక్షలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందిస్తామన్నారు. బ్రతుకుతెరువు కోసం గల్ఫ్ వెళ్ళే కార్మికుల సమస్యలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని గల్ఫ్ లో మరణించిన ప్రతి ఒక్క కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తుందన్నారు ప్రతి నియోజకవర్గంలో 3500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టనున్నామని అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామన్నారు పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారుల వివరాలు సేకరించాలని సూచించారు ప్రతి బూత్ కు నలుగురు ఇన్చార్జీలను నియమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీగా గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి దానికి తగ్గట్టుగా ప్రతి బూతు స్థాయి నాయకుల నుండి కార్యకర్తలు ఎంపీ అభ్యర్థి గెలుపు కృషి చేయాలన్నారు మత విద్వేషాలు రెచ్చగొట్టే అభ్యర్థులను తెలవకుండా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలు బూతు స్థాయి ఇన్చార్జిలపై ఉందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు తమ విజయాన్ని చూసుకోవాలని పిలుపునిచ్చారు గెలిపే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలన్నారు వ్యవసాయం అనేది రైతుకు బతుకుతెరువు లాంటిదని దీనిపై ఏ పార్టీ ఆచరణ ఏ విధంగా ఉందో ప్రజలకు తెలియజేయాలన్నారు ధాన్యము మద్దతు ధర కల్పించడమే కాకుండా దాని అమలుకు సైతం పర్యవేక్షించాలని పెట్టుబడి ధరను పెంచిన బిజెపి ఆదాయం పెరగడం కాదు అప్పుల్లోకి వెళ్తున్న రైతులను గురించి ఆలోచించాలన్నారు ఏక మొత్తంలో రుణమాఫీ చేసి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని ఇది రైతులకు స్పష్టంగా వివరించాలన్నారు రాబోయే ఖరీఫ్ నాటికి రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని అంతేకాకుండా పండించిన వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ కూడా తప్పకుండా ఇస్తామన్నారు బిజెపి పాలిత ప్రాంతాల్లో పెట్టుబడిదారులకు రుణమాఫీ ఎక్కడైనా చేస్తుందని ప్రశ్నించారు ఐదు ఎకరాల వరకు బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎలాంటి సహాయాలు కూడా అందడం లేదని అలాగే గల్ఫ్ కార్మికులు మృతి చెందితే ఎలాంటి సేవలు కూడా అందించడం లేదన్నారు తెలంగాణ రాష్ట్రంలో మాత్రం గల్ఫ్ లో మృతి చెందిన ప్రతి కార్మికుని కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇస్తున్నామన్నారు గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేసి కలుపు కార్మికులకు అండగా ఉన్నామన్నారు ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని బిజెపికి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించాలన్నారు స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు గొప్ప నాయకుడని రాజకీయాల్లో తనతో పోటీపడి ఎక్కడా లేనివిధంగా కోరుట్ల నియోజకవర్గానికి పశు వైద్య కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు అనంతరం అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బూతు స్థాయి నాయకులను ఇప్పటినుండే తమ కార్యాచరణ రూపొందించుకొని గెలుపుకు అనుకూలంగా ఓటర్లను మలుచుకునే విధంగా కృషి చేయాలన్నారు గత ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను మళ్లీ జరగకుండా చూసుకోవాలన్నారు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే కాంగ్రెస్ పార్టీ అని గత ఎన్నికల హామీలు ఇచ్చిన హామీలను వంద రోజుల్లోనే నాలుగు హామీలను నెరవేర్చడం జరిగిందని పార్లమెంటు ఎన్నికల అనంతరం మిగతా హామీలను కూడా తప్పకుండా నెరవేరుస్తామని దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.... పార్లమెంటు ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపు కోసం బూతు స్థాయి నాయకులు సైనికుల్లా పనిచేసే జీవన్ రెడ్డిని గెలిపించాలని ముఖ్యంగా 25 సంవత్సరాల లోపు గల యువతను కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా మార్చుకునే విధంగా బూతు స్థాయి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్తిని అనిల్ కుమార్ అకారపు భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి కరంచంద్ కల్వకుంట్ల సుజిత్ రావు చెన్నమనేని శ్రీనివాస్ రావు జంగిలి వెంకటి కిసాన్ జిల్లా అధ్యక్షులు జలపతి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ అల్లూరి మహేందర్ రెడ్డి ఆకుల లింగారెడ్డి కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి చింతకుంట సంజీవరెడ్డి పన్నాల అంజిరెడ్డి నక్క సుధీర్ ఎం పి టి సి లు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం బర్ల సాయన్న కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టాటా మ్యాజిక్ తగిలి స్త్రీ మృతి



**మెట్ పల్లి ఏప్రిల్ 24 (ప్రజామంటలు):** సోమవారం సాయంత్రం సుమారు 4 గంటల అందాద సమయంలో ఆత్మకూర్ నుండి తిరిగి వెల్లుల్లకు వస్తుండగా ఆత్మకూరు పెద్దమ్మ టెంపుల్ ముందు టాటా మ్యాజిక్ బండి తగలడం తోని అక్కడే పడటం తో మంతెన గంగు (భర్త నర్సయ్య) వెల్లుల్ల గ్రామ నివాసి తల కు దెబ్బలు తాకడం జరిగింది వెంటనే మెట్టుపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలిచటం జరిగింది డాక్టర్ చూసి వెంటనే బాగా బ్రేన్ లో దెబ్బ బాగా తాకడం జరిగింది మీరు వెంటనే హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించాలి అని చెప్పారు కానీ సమయం సరిపోక నిజామాబాద్ మనోరమ హాస్పిటల్ లో అడ్మిట్ చేయడం జరిగింది. ఆపరేషన్ చేశాక రాత్రి సమయంలో మరణించిందని బంధువులు తెలిపారు.

# జేఈఈ మెయిన్స్ ర్యాంకర్లను సన్మానించిన యూప్ టీవీ సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి



**జమ్మికుంట ఏప్రిల్ 24 (ప్రజామంటలు):** గురువారం విడుదల అయిన జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో ఆల్ ఇండియా ర్యాంక్ 166 మరియు 266 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ మరియు కెమిస్ట్రీ లో 100/100 వరుసగా తెప్పించినందున లెక్చరర్స్ కంభంపాటి గురు ప్రసాద్ మరియు శర్మ ని మరియు ప్రిన్సిపాల్ అయిన కొలను శ్రీనివాస్ రెడ్డి ని టూరిటో క్లాస్సేస్ ఫౌండర్ & సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి గౌరవప్రదంగా సన్మానించడం జరిగినది.

# గంజాయి పట్టివేత



**జమ్మికుంట ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** జమ్మికుంట పట్టణ పోలీసులు జమ్మికుంట పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎవరో ఇద్దరు వ్యక్తులు గ్రేన్ మార్కెట్ దగ్గర అనుమానాస్పదంగా ఉన్నారని పోలీసులకు సమాచారం రాగా అక్కడికి వెళ్లి పరిశీలించి ఇద్దరు వ్యక్తులను విచారించి సోదా నిర్వహించగా ఒక అతని పేరు పిట్టల మహేష్ (తండ్రి పేరు తిరుపతి) అని తెలుపగా అతని వద్ద 100 గ్రాముల గంజాయి లభించింది. ఇంకో వ్యక్తి లింగాల శ్రీనివాస్ కార్తీక్ (తండ్రి పేరు రమేష్) అను అతని దగ్గర 110 గ్రాముల గంజాయి లభించింది. వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టనున్నట్టు జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.

# కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వెలిశాల రాజేందర్రా రావు ఎల్కతుర్తి లో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



**ఎల్కతుర్తి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం కూడలి వద్ద కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వెలిశాల రాజేందర్రావు కు అధిష్టానం అభ్యర్థిగా కేటాయించడం తో సంతోష వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఆధ్వర్యంలో బాణ సంచలు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు స్థానానికి వెలిశాల రాజేందర్రావును అధిష్టానం అభ్యర్థిగా కేటాయించడం చాలా సంతోషకర వ్యక్తుమని హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని ఏ విధంగా అయితే హుస్నాబాద్ ప్రజలు గుండెల్లో పెట్టుకొని గెలిపించారు అదేవిధంగా గ్రామస్థాయి కార్యకర్త నుంచి మొదలుకొని ఎమ్మెల్యే వరకు ప్రతి ఒక్కరు ఉన్న సమయాన్ని వృధా చేయకుండా కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుటకు గెలుపుకు ఒక మెట్టుగా మరియు బహుమానంగా హుస్నాబాద్ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉండే నియోజకవర్గాల ప్రజలు అందరూ ముక్తకంఠంతో వెలిశాల రాజేందర్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.. కాంగ్రెస్ పార్టీకి రాజేందర్రావు తాతగారైన వెలిశాల కేశవరావు ఎన్నో సేవలు చేశారు వారి తర్వాత వారి తండ్రి వెలిశాల జగపతిరావు ఎన్నో సేవలు చేశారని వారి యొక్క సేవలను కొని ఆడినారు అదేవిధంగా పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో వెలిశాల రాజేందర్రావుకు ఎన్నో పరిచయాలు ఉన్నప్పటికీ కూడా కాంగ్రెస్ అధిష్టానము ఏ నిర్ణయం మైతే ఇచ్చిందో ఆ నిర్ణయాన్ని అందరము స్వీకరించి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామి, ఓబీసీ మండల అధ్యక్షులు గొడిశాల నరేష్ గౌడ్, ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాక రమేష్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిలుముల వినోద్ కుమార్, మాజీ సర్పంచ్ అడ్డూర్ కొమురయ్య, డాక్టర్ గుండేటి లక్ష్మీనారాయణ, బెజ్జంకి నరేష్, చల్లూరి వేణు, ములుగురి భాస్కర్, అంబాల మల్లేష్, మాటూరి కిషన్, గొడిశాల ప్రదీప్ గౌడ్, రమేష్ చారి, బొంకూరి దిలీప్, అల్లకొండ మహేష్, బాలస్వామి, అంబాల వేణు, చిలుముల స్వామి, కొమ్మిడి రాజిరెడ్డి, అంబాల జగన్, అంబాల రాజు, కుర్ర ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చదువు అనేది లక్ష్యంతో ముందుకు వెళ్ళినప్పుడే

**భవిష్యత్తులో బంగారు బాట వేసే అవకాశం**

**ట్రస్మ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు**

**ఇందుర్తి ఆక్స్ ఫర్డ్ స్కూల్ 14 వార్షికోత్సవ వేడుకలు**

**అలరించిన ఆక్స్ఫర్డ్ చిన్నారుల ఆటపాట**

**చిగురుమామిడి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 14వ వార్షికోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ అప్పల సమ్మయ్య కరస్పాండెంట్ కున సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి ఎంపిటిసి అందే స్వప్న హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మారుమూల పల్లెటూరి గ్రామంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలను గత 14 సంవత్సరాలుగా నడపడంతో పాటు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా 14వ వార్షికోత్సవ వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించడం పట్ల పాటశాల యజమాన్యాన్ని ముందుగా అభినందించారు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ చదువు అనేది లక్ష్యంతో ముందుకు వెళ్ళినప్పుడే విద్యార్థులు బంగారు బాట వేస్తారని చిన్నప్పటినుండి క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించాలన్నారు గ్రామాలలో ప్రైవేటు పాఠశాలను నడపడం అంటే కత్తి మీద సములంటిదేనని కార్పొరేట్ పాఠశాలలకు లక్షలాది రూపాయలు పిల్లల తల్లిదండ్రులు వెచ్చిస్తారని ఇక్కడ మాత్రం వేలా రూపాయలు ఇవ్వడానికి వెనుక ముందు ఆడతారని కరోనా సమయంలో సైతం పాఠశాలను నడిపించుకుంటూ విద్యార్థులను ఉపాధ్యాయులను కాపాడుకోవడం జరిగిందన్నారు ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఫీజులు మాత్రం రాష్ట్రంలోనే ఏ ప్రైవేట్ స్కూళ్లలలో లేనంత తక్కువగా ఉన్నాయన్నారు అనాధ పిల్లలకు ఉచిత చదువుతోపాటు






పుస్తకాలు అందించడం అభినందనీయం అన్నారు. కార్పొరేట్ స్కూలుకు దీటుగా ప్రతి కల్చరల్ ప్రోగ్రామ్ను నిర్వహిస్తూ డ్రెస్ కోరుతూ నాణ్యమైన విద్యను అందిస్తూ ముందుకు వెళుతున్న మరోసారి అభినందించారు గ్రామాల్లో చదివిస్తున్న పిల్లల ఫీజులు ఏప్పటికప్పుడు కడుతూ ప్రవేట్ పాఠశాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రైమరీ వరకే విద్యను కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం మోడల్ స్కూల్ గురుకుల నవోదయ వంటి ప్రభుత్వ సీట్లలో సాధించడంలో ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థులు ముందుంటున్నారన్నారు. దీనికి నిదర్శనమే ప్రైమరీ స్కూల్ లోనే 350 కు పైగా విద్యార్థులు పాఠశాలలో చదవడం విద్య తోపాటు కల్చరల్ ప్రోగ్రామ్స్ ప్రతి పండగ విశేషాలను పిల్లలకు ఎప్పటికప్పుడు తెలుపుతూ ముందుకు తీసుకెళ్తున్నారు. ఎంపిటిసి అందే స్వప్న చిన్నస్వామి మాట్లాడుతూ చిన్నారులకు పాఠశాల ఉపాధ్యాయురాళ్లే చదువుతోపాటు ఆటపాటలు డాన్స్ మాస్టర్లుగా మరి ఇంత పెద్ద స్కూల్ డే ప్రోగ్రాం ను మొదటి సారిగా కార్పొరేట్ కు దీటుగా మా గ్రామంలో నిర్వహించడం అభినందనీయమని పాఠశాల యజమాన్యాన్ని ఉపాధ్యాయులు ఉ పా ధ్యా య ు ు రా ల న ు అభినందించారు. అనంతరం చిన్నారులు ఎల్కేజీ యూకేజీ పిల్లల సైతం డాన్స్ ప్రోగ్రాం లో పాల్గొనడం విశేషం వివిధ వేషాధారణలో చిన్నారులు నృత్యాలను అలరించి ఆటపాటలతో డ్రెస్ కోడ్ తో పలు జానపద గేయాలతో పాటు తెలంగాణ ధూంధాం ఆటపాటలు సినిమా డ్యాన్సులు కథలు నాటికల్లు ప్రదర్శించారు. అనంతరం లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథ్ రెడ్డి ఈ స్కూల్ డే ప్రోగ్రాంలో డ్యాన్స్ లో ప్రతిభ కనబరిచిన చిన్నారుల తోపాటు వ్యాఖ్యాతగా ఉన్న చిన్నారులకు మెమొంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విస్డం స్కూల్ ప్రిన్సిపాల్ సంధ్య సంపత్ బాలభారతి ప్రిన్సిపాల్ రమేష్ తాజా మాజీ ప్రజాప్రతినిధులు పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మెట్ పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్ రాష్ట్ర ఐదవ ర్యాంకర్ రుష్ధ ఆసిఫా కు ఘనంగా సన్మానం

**మెట్ పల్లి ఏప్రిల్ 24 (ప్రజామంటలు):** ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్ష ఫలితాల్లో బైపిసి విభాగంలో రాష్ట్ర స్థాయిలో ఐదవ ర్యాంక్ సాధించి కళాశాల టాపర్ గా నిలిచిన మెట్పల్లి ఈద్గా కమిటీ ఉపాధ్యక్షుడు షేక్ సాజిద్ కూతురు రుష్ధ ఆసిఫా ను మెట్ పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాష మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి కష్టం తో కాకుండా ఇష్టంగా చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ఫారుక్ అలీ బేగ్ అబ్దుల్ నయీం ఈద్గా కమిటీ సభ్యులు యూసుఫ్ బాబు ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన తీన్మార్ మల్లన్న.




## సందేశ్‌ఖాలీ ఘటనలో వ్యక్తులపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు

**సందేశ్‌ఖాలీ, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** దేశంలో రాజకీయంగా చర్చనీయాంశమైన పశ్చిమ బెంగాల్ సందేశ్‌ఖాలీ మహిళల లైంగిక వేధింపులు, భూకబ్జా, హింసకు సంబంధించిన కేసులో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో ఐదుగురు ప్రభావవంతమైన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీబీఐ గురువారం వెల్లడించారు. అయితే వీరి గుర్తింపును సీబీఐ బయలకు చెప్పలేదు. కేవలం ప్రభావంతమైన వ్యక్తులుగా పేర్కొంది. కలకత్తా హైకోర్టు ఏప్రిల్ 10 ఆదేశాల మేరకు సీబీఐ పర్యవేక్షలో ఈ కేసు విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఫిర్యాదులు చేయడానికి సీబీఐ ఓ ఈమెయిల్ ఐడీని కూడా ప్రచారం చేసింది. గత వారం సీబీఐకి చెందిన 10 మంది అధికారులు సందేశ్‌ఖాలీని సందర్శించి మహిళలపై నేరాలు, భూకబ్జాలపై విచారణ జరిపింది. లోక్‌సభ ఎన్నికల ముందు సందేశ్‌ఖాలీ సంఘటనలో పశ్చిమబెంగాల్ అట్టుడికిపోయింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ(టీఎంసీ)కి చెందిన షేక్ షాజహాన్, అతని ఇతర అనుచరులు నార్త్ 24 పరగణాస్ జిల్లాలోని సందేశ్‌ఖాలీలో మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. ఇదే కాకుండా భూకబ్జాలకు పాల్పడ్డారు. దీంతో పెద్ద ఎత్తున మహిళలు షేక్ షాజహాన్‌కి వ్యతిరేకంగా తిరబడ్డారు. దీంతో అతను 55 రోజుల పాటు పరారీలో ఉన్నాడు. మహిళల ఉద్యమానికి బీజేపీ మద్దతుగా నిలిచింది. సీఎం మమతా బెనర్జీ అండతోనే టీఎంసీ గుండాలు రెచ్చిపోతున్నారని బీజేపీ ఆరోపించింది. అయితే, ఈ ఘటనపై కలకత్తా హైకోర్టు, గవర్నర్ స్పందించడంతో బెంగాల్ పోలీసులు షేక్ షాజహాన్‌ని 55 రోజుల తర్వాత అరెస్ట్ చేశారు. ఈ కేసును హైకోర్టు సీబీఐకి బదిలీ చేసింది. దీనిని ఛాలెంజ్ చేస్తూ మమతా సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించి నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అంతకుముందు జనవరి 5న సందేశ్‌ఖాలీలో రేషన్ కుంభకోణాన్ని విచారణ జరిపేందుకు వెళ్లిన ఈడీ అధికారులపై షేక్ షాజహాన్ అనుచరులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన తర్వాత అతని అఘాయిత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయి.





## అపర భద్రాద్రి ని దర్శించుకున్న మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి

**జమ్మికుంట ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** ఇల్లందకుంట అపర భద్రాద్రి శ్రీ సితారామచంద్రస్వామి వారి పెద్దరతోత్సవం సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి మరియు మాజీ యం.పి.టి.సి. పెద్ది కుమార్, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, మాజీ ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి యగ్గని శ్రీనివాస్, రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, సినియర్ కాంగ్రెస్ నాయకులు కనుమల్ల రామక్రిష్ణ, కాంగ్రెస్ ఎస్.టి. సెల్ నాయకులు మానుపాటి సూర్య, యుత్ కాంగ్రెస్ నాయకులు మహేశ ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌ని చూస్తుంటే సిగ్గుగా ఉంది

### పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు



**కరాచీ, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితిపై ఆ దేశ ప్రధాని షహబాజ్ షరీఫ్ విచారం వ్యక్తం చేశారు. ఆర్థిక వృద్ధి సాధించాలంటే ముందుగా రాజకీయ స్థిరత్వంపై దృష్టి పెట్టాలని పాకిస్తాన్ వ్యాపారులు షెహబాజ్ షరీఫ్‌ని కోరారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ప్రారంభించాలని సూచించారు. బంగ్లాదేశ్ ఆర్థిక వృద్ధిపై వ్యాఖ్యానించిన పాక్ ప్రధాని.. ఒకప్పుడు పాకిస్తాన్‌లో భాగం ఉన్న ఈస్ట్ పాకిస్తాన్(ప్రస్తుత బంగ్లాదేశ్) ఆనాడు దేశంపై భారంగా భావిస్తే, ఇప్పుడు పారిశ్రామిక వృద్ధిలో అద్భుతమైన పురోగతి సాధించిన విసయాన్ని గుర్తించాలని అన్నారు.రెండోసారి పాకిస్తాన్ ప్రధానిగా పగ్గాలు చేపట్టిన షెహబాజ్ షరీఫ్, పాకిస్తాన్ వ్యాపారవేత్తలతో కరాచీలో సమావేశమయ్యారు. ప్రస్తుత పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో మీకు తెలుసని, బంగ్లాదేశ్ అభివృద్ధిని చూస్తుంటే సిగ్గు పడాల్సి వస్తోందని పాక్ పీఎం అన్నారు. కరాచీలోని సింధ్ సీఎం హౌజ్‌లో బుధవారం జరిగిన సమావేశంలో వ్యాపార వర్గాలతో కలిసి ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు మార్గాలను అణ్వేషించారు. ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపుతున్న ప్రధానిని వ్యాపారులు ప్రశంసించారు. అయితే, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్ నేపథ్యంలో దేశంలో రాజకీయ అస్థిరతపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ముందు రాజకీయ స్థిరత్వాన్ని తీసుకురావాలని ప్రధానికి వ్యాపారులు సూచించారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ప్రారంభించాలని వారంతా కోరారు. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత పాకిస్తాన్, భారత్‌తో వ్యాపార-వాణిజ్య సంబంధాలను నిలిపేసింది. దీంతో పాకిస్తాన్ ఆర్థిక సమస్యలు మరింత ఎక్కువయ్యాయి. ఆ సమయంలో పాక్ భారత రాయబారిని బహిష్కరించింది. భారత్‌తో ప్రత్యక్ష వాణిజ్య సంబంధాలను కూడా తెంచుకుంది.

# హర్యానాలో భూప్రకంపనలు

### రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 3.2గా నమోదు

### - భయంతో పరుగులు తీసిన జనం



**సిర్సా, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** హర్యానాలో భూప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 3.2గా నమోదైంది. సాయంత్రం 6:10 గంటలకు హర్యానాలోని సిర్సాలో భూకంపం సంభవించింది. ఈ మేరకు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. ఇదిలా ఉంటే భూప్రకంపనలకు ప్రజలు భయపడ్డారు. ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. హర్యానాలోని దబ్వాలీకి నైరుతి దిశలో 11 కి.మీ దూరంలో ఈ భూకంపం సంభవించినట్లుగా అధికారులు గుర్తించారు. భూప్రకంపనలు సంభవించగానే స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురైనట్లు తెలుస్తోంది. అయితే ఈ భూప్రకంపలపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఏమైనా ఆస్తి, ప్రాణ నష్టం ఏమైనా జరిగిందా? అన్నది తెలియాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడి మృతి

### కొడుకును కోల్పోయిన తండ్రి ఆవేదన

**గొల్లపల్లి (ప్రజామంటలు) ఏప్రిల్ 25 :** గొల్లపల్లి నల్లగుట్ట వద్ద జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారిపై ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ను అతివేగంగా వచ్చి కారు ఢీ కొట్టిన దుర్ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందిన సంఘటన తీవ్ర విషాదాన్ని నింపింది . ఎస్సై చిరసతీష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు బుగ్గారం శేకల్ల గ్రామానికి చెందిన బంక లవన్ కుమార్ అనే యువకుడు న్యూస్ ఛానల్లో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం పనుల నిమిత్తం గొల్లపెల్లి నల్లగుట్ట నుంచి జగిత్యాల వైపు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు జగిత్యాల జిల్లా కేంద్రం నుండి వదున్న షిఫ్ట్ డిజైర్ కారు ముందు ఉన్న వాహనం ను ఓవర్ టెక్ చేయబోయి ఎదురుగా వస్తున్న లవన్ కుమార్ ద్విచక్ర వాహనం ను అతి వేగంతో ఢీకొట్టగా లవన్ కారు బోనటు పైనుంచి ఎగిరి రోడ్డుపై పడ్డాడు తలకు బలమైన దెబ్బ తగలడంతో తీవ్రంగా గాయపడగా గమనించిన స్థానికులు వైద్యాచికిత్సల నిమిత్తం హుటాహుటిన 108 అంబులెన్స్ లో జగిత్యాల ఆస్పత్రికి తరలించారు అక్కడ పరీక్షించిన వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేస్తున్నారు అయితే పరిస్థితి విషమించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు .దీంతో ఉన్న కొడుకు తమ కళ్ళ ఎదుటే తిరుగురాని లోకాలకు తరలి వెల్లడంతో మృతిడి తల్లిదండ్రులు రోదనలు విన్నంటాయి. మృతుడి మేనమామ దావనపల్లి లింగన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. అతి వేగం నిర్లక్ష్యంగా కారు నడపడం వల్లనే ప్రమాదం జరిగినట్లు ఎస్సై పేర్కొన్నారు .



## ఫిట్మెంట్ 40 శాతం పైగా ఇవ్వాలి

### పీఆర్ సి చైర్మన్ కు నివేదించిన పెన్షనర్ల అసోసియేషన్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** పీఆర్ సి కమిషనర్ తో తమ తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో చర్చించిన పెన్షనర్ల ప్రయోజన విషయాలను ఆ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ సంఘ ప్రతినిధులకు వివరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. 40 శాతం పైగా ఫీట్మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వంనకు సిఫార్సు చేయాలని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా విద్య,వైద్యం,వంటి అత్యవసర ఖర్చులను దృష్టిలో ఉంచుకొని 2023 జులై నుండి పెండింగులో ఉన్న మూడు డి.ఏ. లు కలిపి మొత్తం 44 శాతం ఫీట్మెంట్ కు తగ్గ కుండా సిఫార్సు చేయాలని కోరామన్నారు. అదేవిదంగా అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించాల్సిన అవసరం పై,పెన్షన్ కమ్యూటేషన్ సైతం 15 ఏళ్లనుండి 12 ఏళ్లకు తగ్గించాలని సిఫార్సు చేయాలన్నాము. కనీస పెన్షన్ రూ.30 వేలు , అంత్యక్రియల ఖర్చులు రూపాయలు 60 వేలకు పెంచాలని, వైద్యభత్యం రూపాయలు 600 నుంచి రూపాయలు 6 వేలకు పెంచాలని, 65 ఏళ్ళకే క్వాంటం పెన్షన్ మంజూరు, గ్రాట్యుటీ రూపాయలు 30 లక్షలకు పెంచాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో వెల్ నెస్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని,అన్ని జిల్లా కేంద్రాల్లో టీ ఉద్యోగుల జేఏసి, ప్రభుత్వ గుర్తింపు పొందిన తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖలకు ప్రభుత్వ మే భవనాలు నిర్మించి ఇవ్వాలని తదితర పలు అంశాలపై చర్చించగా పీఆర్సి కమిషనర్ శివశంకర్ సానుకూలంగా స్పందించి నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.సి. హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెలుముల ప్రకాష్ రావు, ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు పి. ఆశోక్ రావు, సత్యనారాయణ, మహిళా కార్యదర్శిలు కరుణ,విజయ లక్ష్మి, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి జీ. రాజ్ మోహన్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మల్యాల్ అధ్యక్షుడు ఎం డి యాకూబ్, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి




**గొల్లపెల్లి ఏప్రిల్ 25 (ప్రజామంటలు):** మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ సి. నరేష్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 2024 సంవత్సరం నినాదం మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేయడం డబ్ల్యూహెచ్ఓ పిలుపు మేరకు 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు కలిసి పని చేద్దాం. చలి జ్వరం, వణుకుతో కూడిన జ్వరం, రోజు విడిచి రోజు జ్వరం, తలనొప్పి మొదలగునవి మలేరియా లక్షణాలు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చేద్దాం. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, మురికి నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులతో ఏటా అనేకమంది మరణిస్తున్నారని, ప్రజల్లో అవగాహన తప్పనిసరి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గట్టు శ్రీధర్, సూపర్వైజర్లు నరేందర్, రమేష్, శారద, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞానవాపీ మసీదు సర్వేకి ఆదేశించిన జడ్జికి బెదిరింపు కాల్స్

### బెదిరింపులపై బరేలీ ఎస్పీకి జడ్జి లేఖ





**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** జ్ఞానవాపీ మసీదు వివాదంలో ఆ ప్రాంతాన్ని సర్వే చేయాలని 2022లో ఆదేశాలు జారీ చేసిని వారణాసి అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి రవి కుమార్ దివాకర్‌కి అంతర్జాతీయ నెంబర్ల నుంచి చంపేస్తామని బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. దీనిపై పోలీసుల వద్ద ఫిర్యాదు నమోదైంది. 2022లో ఈ జ్ఞానవాపీ మసీదు ప్రాంగణాన్ని వీడియోగ్రఫీ సర్వే చేయాలని ఆయన ఆదేశించారు. ఈ బెదిరింపులపై బరేలీ ఎస్పీకి ఆయన లేఖ రాశారు. తనకు ఏప్రిల్ 15న ఇంటర్నేషనల్ నెంబర్ నుంచి కాల్ వచ్చిందని, రెండ్రోజుల తర్వాత కూడా ఇలాంటిదే మరో కాల్ వచ్చిందని, తనకు ప్రాణహాని ఉందని జస్టిస్ దివాకర్ పేర్కొన్నారు. ఇటీవల బరేలీకి వదిలి అయిన ఆయన తన కుటుంబానికి కూడా బెదిరింపులు వచ్చాయని, దీనిపై విచారణ జరిపించాలని కోరారు. బరేలీకి బదిలీ అయిన తర్వాత, జస్టిస్ దివాకర్ 2018 బరేలీ అల్లర్ల కేసును సుమోటోగా తీసుకున్నారు. ఈ అల్లర్లలో ప్రధాన సూత్రధారిగా ఉన్న మౌలానా తౌకీర్ రజాను విచారణ ఎదుర్కోవాల్సిందిగా ఆదేశించారు. ఈ అల్లర్లలో కోట్లాది రూపాయలన ఆస్తి నష్టం వాటిల్లింది. బరేలీలో 27 రోజుల పాటు కర్ఫ్యూ విధించారు. ఇదిలా ఉంటే, ఏప్రిల్ 2022లో కాశీ విశ్వనాథ మందిరాన్ని ఆనుకుని ఉన్న జ్ఞానవాపీ మసీదులో వీడియోగ్రఫీ సర్వే చేయాలని ఆదేశించారు. ఈ సర్వేలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. గోడలపై హిందూ దేవీదేవతల చిత్రాలతో పాటు మసీదు సముద్రాంలో వజూఖానాలోని కొలనులో శివలింగం ఆకారం బయటపడింది. అయితే, దీనిని హిందువలు శివలింగం అని చెబుతుండగా.. ముస్లింలు మాత్రం ఇది ఫౌంటేన్ అని చెబుతున్నారు. బెదిరింపులపై జస్టిస్ దివాకర్‌కి అలహాబాద్ హైకోర్టు వై-కేటగిరీ భద్రత కల్పించాలని ఆదేశించింది, ఆ తర్వాత ఎక్స్-కేటగిరీకి తగ్గించింది.

## శపత్నామా మేనిఫెస్టో..

### ఎన్నికల మేనిఫెస్టోను రిలీజ్ చేసిన శరద్ పవార్

### ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్



**మహారాష్ట్ర, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** లోక్ సభ ఎన్నికలకు గాను మహారాష్ట్ర లోని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ(శరద్ పవార్) తన ఎన్నికల మేనిఫెస్టోను గురువారం విడుదల చేశారు. శపత్నామా పేరుతో రిలీజ్ చేసిన ఈ మేనిఫెస్టోలో ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అలాగే, రైతుల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తామన్నారు. జమ్మూ %ఁ% కశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర స్థాయి హోదాకు సపోర్టు ఇస్తామని పేర్కొన్నారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్టు ఆయన క్లారిటీ ఇచ్చారు. అంతేకాకుండా పౌరసత్వ సవరణ చట్టం, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ , చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా) లాంటి చట్టాలను సమీక్షించి వాటిలో మార్పులు చేసి తీసుకొస్తామని శరద్ పవార్ వెల్లడించారు. ఇక, రాష్ట్ర- స్థానిక ప్రభుత్వాలకు అధికారం కల్పించడం, విద్యుత్ పంపిణీని సమీక్షించడం, రాజ్యాంగ సవరణలను అమలు చేయడం లాంటి అంశాలను కూడా ఎన్సీపీ పార్టీ సమర్థిస్తున్నట్టు ఆ పార్టీ నేత జయంత్ పాటిల్ చెప్పుకొచ్చారు. అగ్నిపథ్ పథకాన్ని పూర్తిగా రద్దు చేస్తామని తెలిపారు. రైతులు, యువకులు, మహిళలు, కార్మికులు, కుల గణనకు సంబంధించిన సమస్యలపై కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఐదు హామీలను తాము ఆమోదిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. పెట్రోలు, డీజిల్‌పై పన్నును పునర్ వ్యవస్థీకరిస్తామని హామీ ఇచ్చారు.

## భారీ లాభాలతో ముగిసిన మార్కెట్ సూచీలు

### సెన్సెక్స్ 486 పాయింట్లు లాభం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** దేశీయ స్టాక్ మార్కెట్ల సూచీలు లాభాలతో ముగిశాయి. మార్కెట్ ముగిసే సమయానికి నిఫ్టీ 156 పాయింట్లు లాభపడి 22,558 వద్దకు చేరింది. మరోవైపు సెన్సెక్స్ 486 పాయింట్లు లాభాపడి 74,339 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో భాగంగా యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, నెస్లే, సన్ ఫార్మా, ఐటీసీ, ఎన్‌టీపీసీ, ఎం అండ్ ఎం, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్, ఇన్ఫోసిస్, టీసీఎస్ కంపెనీ షేర్లు లాభాల్లో ముగియగా.. మరోవైపు కోటక్ మహీంద్రా బ్యాంక్, హిందుస్థాన్ యూనిలివర్, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కంపెనీ షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఆసియా, గ్లోబల్ మర్కెట్స్ నుండి ప్రవహిస్తున్న మ్యూట్ సెంటిమెంట్ ను బయపడుతున్న వేళ, కంపెనీల నుండి సానుకూల ఆదాయ నివేదికల రాష్ట్ తరువాత, భారతీయ బెంచ్‌మార్క్ సూచీలు గురువారం వరుసగా ఐదవ సెషన్ లో పెరిగాయి. 73,572.34 వద్ద దిగువన ప్రారంభమైన సెన్సెక్స్, ఆ తర్వాత 73,556.15 కనిష్ట స్థాయిని కూడా తాకింది. కానీ కంపెనీల నుండి అనేక సానుకూల %ు%4 ఆదాయ నివేదికలు బెంచ్ మార్క్ ఇండెక్స్ ను అత్యధికంగా 74,571.25కి చేరుకుంది. ఇక ఇంట్రాడే ముగింపులో, సెన్సెక్స్ 486.50 పాయింట్లు ( 0.66%) పెరిగి 74,339.44 వద్ద ముగియగా.. ఇదిలా ఉండగా, నిఫ్టీ 50 కూడా దిగువన 22,316.90 వద్ద ప్రారంభమైంది, ఇంట్రాడే ట్రేడింగ్ లో 22,625.95 గరిష్ట స్థాయిని తాకింది. ముగింపులో, నిఫ్టీ 50 167.95 పాయింట్లు ( 0.75%)పెరిగి 22,570.35 వద్ద ముగిసింది.

## ఆసరా పింఛన్ల కోసం కోటక్ మహేంద్ర బ్యాంకు ముందు పడి కాపులు కాస్తున్న వృద్ధులు వికలాంగులు

**ఎల్కతుర్తి ఏప్రిల్ 25 ప్రజా మంటలు** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని బస్టాండ్ దగ్గర్లో కొటాక్ మహేంద్ర బ్యాంకు ముందు ఉదయం ఏడు గంటల సమయంలో వికలాంగులు వృద్ధులు పడిగాపులు కాస్తూ ఆసరా పింఛన్ల కోసం వేచి ఉండడం జరిగినది ఏ బ్యాంకు ముందైనా ఈ సేవ కేంద్రం నుండి డబ్బులు తీసుకునే సౌకర్యం కల్పించాలని చదువురాని వృద్ధులు ఎక్కువగా ఉంటారని అందువల్ల వారికి ఓచర్ రాయడానికి ఒక వ్యక్తిని బ్యాంకు యజమాన్యం ఏర్పాటు చేయాలని కోరారు ఇప్పటివరకు అలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు దానివల్ల వికలాంగులకు వృద్ధులకు నానా అవస్థలు జరుగుతున్నది ఇప్పటికైనా స్పందించి బ్యాంకు యజమాన్యం బ్యాంకు దగ్గర్లో ఈ సేవ ఏర్పాటు చేసి డబ్బులు తీసుకునే సౌకర్యం కల్పించాలని కోరారు.



# 400సీట్లలో ఒకటి గెలిచాం

### ఇంకా 399 గెలవాల్సి ఉంది

### బండి సంజయ్ నామినేషన్‌లో గుజరాత్ సిఎం





కరీంనగర్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. వీరంతా వెంటరాగా రిటర్నింగ్ అధికారికి బండి సంజయ్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు బండి సంజయ్ నామినేషన్ తర్వాత కరీంనగర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బీజేపీ నేతలు విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కులేదని విమర్శించారు.లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే గుజరాత్‌లో బీజేపీ ఖాతా తెరిచిందని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రబాయి పటేల్ తెలిపారు. సూరత్ లోక్‌సభ స్థానాన్ని బీజేపీ ఏకగ్రీవంగా గెలుచుకుందన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో 400 సీట్లలో విజయం సాధిస్తామన్న ఆయన, ఇంకా 399 సీట్లలో మనం గెలిపించాలని పిలుపునిచ్చారు. మోదీజీ మూడోసారి ప్రధానమంత్రి కానున్నారని స్పష్టం చేశారు. మోదీని ఆశీర్వదించండి.. తెలంగాణ సంక్షేమాన్ని మోదీ చూసుకుంటారన్నారు భూపేంద్రబాయి. నరేంద్ర మోదీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవాన్ని పెంచారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపి, భారత విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోదీకే దక్కిందన్నారు. మా కెప్టెన్ మోదీ..కాంగ్రెస్ కెప్టెన్ ఎవరని ప్రశ్నించారు బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్. తానూ లోకల్, బీఆర్ఎస్ అభ్యర్థి నాన్‌లోకల్, కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా గుర్తుపట్టలేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. తనను ఓడగొట్టడానికి ఆ రెండు పార్టీలు ఏకమయ్యాయని మండిపడ్డారు. 12వేల కోట్ల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన తనకే ప్రజల మద్దతు ఉందన్నారు బండి సంజయ్. దేశం మొత్తం ప్రధాని నరేంద్ర మోదీ వైపు చూస్తోందన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి. మరోసారి బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ కోసం అన్ని వర్గాల ప్రజలు మే 13న ఓటు వేయాలని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు.

# పేదలు గౌరవంగా బతకాలంటే ఇల్లు తప్పకుండా కావాలి

### కొమురం భీం కాలనీ వాసులది న్యాయమైన డిమాండే

### తుడుం దెబ్బ సమావేశంలో ప్రొఫెసర్ కోదండరాం

### సీఎంను కలసి సమస్యను విన్నవిద్దామని భరోసా



**కొమురం భీం,ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** కొమురం భీం కాలనీ వాసులు చేస్తున్న పోరాటానికి కోదండరాం మద్దతు పలికారు. కొమురం భీం కాలనీ వాసుల ది న్యాయమైన డిమాండే అని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మావల శివరులోని కొమురం భీం కాలనీలో ఆదివాసీలు వేసుకున్న గుడిసెల ప్రాంతంలో తుడుం దెబ్బ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కొమురం భీం కాలనీ వాసుల ది న్యాయమైన డిమాండే అని కలెక్టర్ ను మరో సారి కలిసి దరఖాస్తులు ఇవ్వాలని పేర్కొన్నారు. వారికి అండగా ఉంటానని.. సీఎంను కలసి సమస్యను విన్నవిద్దామని భరోసా ఇచ్చారు. ఇల్లు అనేది హక్కని.. పేదలు గౌరవంగా బతకాలంటే ఇల్లు తప్పకుండా కావాలని తెలిపారు. అది ప్రభుత్వం కల్పించాలని సుప్రీం కోర్టు చెప్పిన తీర్పును గుర్తుచేశారు. వారి మద్దతు ఇస్తున్నట్లు కోదండ రాం తెలిపారు.ఆ అధికారం అమలు కావాలని ఆశించారు. సుప్రీం కోర్టు చెప్పినట్టుగా ప్రభుత్వం చేయాలని కోరారు. పట్టా కావాలి.. ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై పని చేసేలా ఉందన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై కొంత మంది అనవసర ప్రచారం చేస్తున్నారన్నారు. పని ఉంటే నే బస్సులో పోతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం పేదలకు పని చేసేలా ఉందన్నారు. ఆలోపు భూమి మీద నుంచి జరగవద్దని స్పష్టం చేశారు. హక్కులు వస్తాయి%ౌ% నిరాశ పనికి రాదు.. ఐక్యంగా పోరాడితే సాధించ వచ్చని పిలుపునిచ్చారు.



## ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మెట్రో రైలులో సందడి

### ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్న నేతలు

**హైదరాబాద్,ఏప్రిల్25 (ప్రజా మంటలు):** హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మెట్రో రైలులో సందడి చేశారు. ఎల్బీనగర్ నుంచి కూకట్‌పల్లి వరకు మెట్రోలో ప్రయాణించారు. మెట్రోలోని ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యాలయంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఆరుగురు ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. మల్కాజ్‌గిరి నివాసి రాగిడి లక్ష్మారెడ్డిని ఎంపీగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తనదైన శైలిలో సెటైర్లు వేశారు మాజీ మంత్రి మల్లారెడ్డి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణలో కరువు వచ్చిందన్నారు మల్లారెడ్డి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి. కొడంగల్‌లో ఓడిపోయి, మల్కాజ్‌గిరి ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి.. ఏనాడు నియోజకవర్గం వైపు తిరిగి చూడలేదని గుర్తు చేశారు.

### ఐపీఎల్ మ్యాచ్ నేపథ్యంలో

## మెట్రో వేళల్లో మార్పులు



**హైదరాబాద్,ఏప్రిల్25 (ప్రజా మంటలు):** హైదరాబాదీలకు సౌకర్యవంతమైన సేవలు అందిస్తోంది మెట్రో. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రయాణికులకు గమ్య స్థానాలకు చేరుస్తోంది. మరీ ముఖ్యంగా వేసవిలో బస్సుల్లో ప్రయాణించడం ఇబ్బందిగా ఫీలవుతున్న ప్రయాణికులు తక్కువ ఖర్చులో ఎంచక్కా ఏసీలో ప్రయాణిస్తున్నారు. ఇక ప్రయాణికుల అవసరాలతో పాటు మరికొన్ని ప్రత్యేక సందర్భాల్లో మెట్రో సమయాలను పొడగిస్తుంటారు మెట్రో అధికారులు. ఈ క్రమంలోనే తాజాగా ఐపీఎల్ మ్యాచ్ నేపథ్యంలో మెట్రో వేళల్లో మార్పులు చేసింది. ఐపీఎల్ 17వ సీజన్‌లో భాగంగా ఈ రోజు హైదరాబాద్ ఉప్పల్ స్టేడయంలో మ్యాచ్ జరుగుతోన్న విషయం తెలిసిందే. హైదరాబాద్, బెంగళూరు జట్ల మధ్య సాయంత్రం మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలోనే ఉప్పల్ మార్గంలో మెట్రో రైళ్ల సమయం పొడిగించారు. సాధారణంగా రాత్రి 10 గంటలకు చివరి మెట్రో ఉంటుంది. అయితే ఈరోజు సమయం పొడగించారు. అర్ధరాత్రి 12.15 గంటలకు చివరిగా రైళ్లు బయలు దేర నున్నాయి. 1.10 గంటలకు ఇవి గమ్యస్థానాలకు చేరు కోనున్నాయి. ఈ సమయంలో ఉప్పల్ స్టేడియం-ఎన్‌జీఆర్ఐ స్టేషన్లలో మాత్రమే ప్రవేశానికి అనుమతించనున్నారు. ఉప్పల్ మార్గంలోని మిగతా స్టేషన్లలో ట్రైన్ దిగే వారికే అనుమతి ఉంటుందని.. ఎక్కడానికి వీలుండదని స్పష్టం చేశారు. మిగతా మార్గాల్లో మాత్రం ప్రతీ రోజూ నడిచే నిర్ణిత వేళలలో మాత్రమే హైదరాబాద్ మెట్రో సేవలు కొనసాగుతాయన్నారు.

### భువనగిరి వరకు కెసిఆర్ రోడ్ షో

### పంటనష్టోయిన రైతుకు పరామర్శ

**సూర్యాపేట, ఏప్రిల్25 (ప్రజా మంటలు):** సూర్యాపేట నుంచి భువనగిరికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో కొనసాగుతోంది. ముందుగా తిమ్మాపురం, అర్వపల్లి, దేవరుప్పల, పాలకుర్తి, ఆలేరు మీద కేసీఆర్ రాయదుర్గం చేరుకున్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట మండలం ఎర్కారం గ్రామ సమీపంలోని దుబ్బ తండా రైతు ధరావత్ నర్సింహాను కేసీఆర్ కలిశారు. ఈ సందర్భంగా తన పొలానికి నీళ్లందక పంట పూర్తిగా ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కండ్ల నీళ్లు పెట్టుకున్న రైతు ధరావత్ నర్సింహాకు కేసీఆర్ ధైర్యం చెప్పారు.కాగా, తన ఐదెకరాల వరి పంట ఎండిపోవడంతో ఎంతో ఆవేదనతో పొలంలోనే దుఃఖించిన రైతు ధరావత్ నర్సింహా వీడియో ఇటీవల సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ క్రమంలోనే తన రోడ్ షోలో భాగంగా దుబ్బా తండా వద్ద ఆగిన కేసీఆర్ ధరావత్ నర్సింహాను కలిసి ధైర్యం చెప్పారు.

# హైదరాబాద్ మాధవీలత ఆస్తులు 218 కోట్లు

### నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి 32కోట్లు - నామినేషన్లలో ఆస్తుల వివరాల వెల్లడి





**హైదరాబాద్,ఏప్రిల్25 (ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్రంలో నామినేషన్ల పక్రియ నేటితో ముగియనుండడంతో నామినేషన్ల జోరు అందుకుంది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీ అభ్యర్థులు ఇప్పటికే తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు వారు సమర్పించిన అఫిడవిట్లలో ఆస్తులు, అప్పుల వివరాలను కూడా వెల్లడించారు. ఇక హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలతతన కుటుంబ చర, స్థిరాస్తుల విలువ రూ.218 కోట్లుగా వెల్లడించారు. హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి మాధవీలత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆమె దాఖలు చేసిన ఎన్నికల అఫిడవిట్ ప్రకారం.. తన కుటుంబ చరాస్తుల విలువ రూ. 165.46 కోట్లు కాగా, స్థిరాస్తుల విలువ రూ. 55.92 కోట్లుగా వెల్లడించారు. మొత్తం రూ.27.03 కోట్ల మేర అప్పులు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. విరించి లిమిటెడ్, వినో బయోటెక్‌లలో తన పేరిట రూ.8.92 కోట్ల విలువైన షేర్లు, తన భర్త కొంపెల్ల విశ్వనాథ్ పేరిట రూ.56.19 కోట్ల విలువైన షేర్లు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా అన్‌లిస్టెడ్ కంపెనీలైన గజ్వేల్ డెవలపర్స్, పీకేఐ సొల్యూషన్స్, విరా సిస్టమ్స్‌లలో తన పేరిట రూ.16.27 కోట్ల షేర్లు, తన భర్త పేరిట రూ.29.56 కోట్ల విలువైన షేర్లు ఉన్నట్లు అఫిడవిట్‌లో పొందుపరిచారు. ఇక మొత్తం ఇద్దరి పేరిట 5 కిలోల బంగారం ఉన్నట్లు పేర్కొన్నారు. అందులో 3.9 కిలోలు తన పేరుమీద కాగా, 1.11 కిలోల బంగారు ఆభరణాలు తన భర్త పేరిట ఉన్నట్లు వివరించారు. అయితే, సొంతంగా ఎలాంటి వ్యవసాయ భూములు, వాహనాలు లేవని పేర్కొనడం గమనార్హం. తనపై ఒక క్రిమినల్ కేసు కూడా ఉన్నట్లు మాధవీలత తన ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించారు. ఇక తాను పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ చేసినట్లు పేర్కొన్నారు.ఇకపోతే మాజీ మంత్రి జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి బరిలో నిలిచారు. ఆయన పార్టీ సీనియర్ నాయకులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అఫిడవిట్‌లో తన పేరుతో రూ.32.04 కోట్ల ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. అందులో ఆయన పేరున రూ.24,84,20,025 ఆస్తులు ఉండగా, తన భార్య పేరున రూ.7,20,03,724 ఆస్తులు ఉన్నట్లు చూపించారు. వివిధ బ్యాంకుల నుంచి రూ.17,41,50,500 అప్పుగా తీసుకున్నానని, భార్య పేరున రూ.25.29 లక్షలు అప్పులు ఉన్నట్లు తెలిపారు. కాగా, నల్లగొండ స్థానం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ హోరాహోరీగా పోరాడుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి నల్లగొండ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి పోటీచేస్తున్నారు.

# మే9 హైదరాబాద్‌లో జీరో షాడో డే

**హైదరాబాద్,ఏప్రిల్25 (ప్రజా మంటలు):** హైదరాబాద్ వాసులు మే 9వ తేదీన తమ నీడలు కనుమరుగయ్యే అసాధారణ సంఘటనను అనుభవించనున్నారు! 'జీరో షాడో డే'గా పిలువబడే ఈ విశిష్ట దృగ్విషయం మధ్యాహ్నం 12:12 నుండి 12:19 గంటల మధ్య జరుగుతుంది. ఈ సమయంలో, సూర్యుడు నేరుగా మధ్యాహ్న సమయంలో తలపైకి ఉంటుంది, దీని వలన నిలువు వస్తువుల నీడలు కనిపించవు. నీ నీడలా వెంటాడుతా.. అంటుంటారు. ఎప్పుడూ మన వెంటే ఉండే నీడలా నన్ను ఫాలో అవుతాను అనే ఉద్దేశంలో మాట్లాడుతుంటారు. సాధారణంగా మధ్యాహ్నం వరకు వెస్ట్ సైడ్, మధ్యాహ్నం తర్వాత ఈస్ట్ సైడ్ లో నీడ కనిపిస్తుంది. మిట్టమధ్యాహ్నం 12 గంటలకు సూర్యుడు నడినెత్తికొచ్చినప్పుడు నిటారుగా ఉన్నా ఎంతో కొంత నీడ కనిపిస్తూనే ఉంటుంది. అయితే ఏడాదిలో రెండు సార్లు మన నీడ మనల్ని విడిచి వెళ్లిపోతుంది. దీనికి కారణంగా భూమి, సూర్యుడు 90 డిగ్రీల పొజిషన్ లోకి రావడమని ఖగోళ శాస్త్రవేత్తలు అంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రదేశాలు మే నెలలో దీనిని అనుభవిస్తారని పేర్కొన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (%××ూ%) ప్రకారం, సూర్యుని స్థానం ఏడాది పొడవునా మారుతూ ఉంటుంది. ఇది ప్రతిరోజూ సరిగ్గా తూర్పున పెరగదు లేదా సరిగ్గా పశ్చిమాన సెట్ చేయబడదు మరియు మధ్యాహ్న సమయంలో దాని ఎత్తు కాలక్రమేణా మారుతుంది. జీరో షాడో డే ఈ ఖగోళ దృగ్విషయాలను చర్యలో గమనించడానికి మనోహరమైన అవకాశాన్ని అందిస్తుంది.

## కాంగ్రెస్‌లో చేరిన తుర్కయాంజాల్ చైర్మన్

### ఎమ్మెల్యే మల్‌రెడ్డి సమక్షంలో చేరిక

**హైదరాబాద్,ఏప్రిల్25 (ప్రజా మంటలు):** బీఆర్ఎస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి, ఆయన సతీమణి 15వ వార్డు కౌన్సిలర్ వేముల స్వాతి, మునగనూర్ మాజీ ఎంపీటీసీ నక్క శ్రవంతి రమేష్‌గౌడ్, మున్సిపాలిటీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరినాయక్‌తో పాటు వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నివాసంలో వారంత కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, హరిత ధన్‌రాజ్‌గౌడ్, వంశీధర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీకిచెందిన సీనియర్ నాయకులు ఒక్కొక్కరు మెల్లగా కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటిస్తూ వారంతా ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలువగానే బీఆర్ఎస్‌కు చెందిన 19వ వార్డు కౌన్సిలర్ కవిత శేఖర్‌గౌడ్, ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ప్రధాన అనుచరుడైన ఇంజాపూర్‌కు చెందిన నోముల కృష్ణగౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు కొత్తకుర్మ సత్తయ్య, ఇంజాపూర్‌కు చెందిన కౌన్సిలర్ బొక్క రవీందర్‌రెడ్డి, కమ్మగూడకు చెందిన ప్రేంకుమార్‌తో పాటు అనేక మంది వార్డు స్థాయి నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. త్వరలో మరికొంత మంది కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మల్‌రెడ్డి రంగారెడ్డిని, కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించిన వారే రంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాంగ్రెస్‌లో చేరడానికి ముందు వరుసలో నిలిచున్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పరిస్థితి అధ్వానంగా మారింది. ఏకంగా బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి బుధవారం ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో చేరడంతో బీఆర్ఎస్ పరిస్థితి మరింత అధ్వానంగా మారింది.

## కవితకు బెయిల్ కోసం మొక్కులు

### కొండగట్టులో 116 కొబ్బరికాయలు కొట్టిన అభిమానులు



**జగిత్యాల, ఏప్రిల్ 25 (ప్రజా మంటలు):** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు మే 6వ తేదీకి వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమెకు బెయిల్ రావాలని కోరుతూ కొండగట్టు ఆంజనేయ స్వామికి 116 కొబ్బరి కాయలు కొట్టారు. బోధన్‌కు చెందిన శేఖర్, శంకర్ కలిసి కొండగట్టు అంజన్నకు కొబ్బరికాయలు కొట్టి.. కవితకు బెయిల్ రావాలని ప్రార్థించారు.రౌస్ అవెన్యూ కోర్టులో బుధవారం ఈడీ తరఫున జోహెబ్ హుస్సేన్ వాదనలు వినిపిస్తూ కోర్టు అనుమతితోనే నిందితులు అప్రూవర్లుగా మారారని,వారిని అనుమానించడం కోర్టు నిర్ణయాన్ని తప్పుబట్టడ మేనన్నారు. ఈడీ వాదనలపై రిజాయిండర్ లిఖితపూర్వకంగా ఇస్తామని కవిత తరఫు న్యాయవాది నితీశ్‌రాణా తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు బెయిల్ పిటిషన్‌పై మే 6న తీర్పు వెల్లడించనున్నట్టు తెలిపింది.

## కమ్యూనిటీని తప్పుదోవ పట్టించేందుకు ప్రధాని ప్రయత్నం

### కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ



**హైదరాబాద్,ఏప్రిల్25 (ప్రజా మంటలు):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రిజర్వేషన్ల విధానాలకు సంబంధించి గత కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రధాని నరేంద్ర మోడీ తప్పుడు ఆరోపణలు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ తీవ్రంగా విమర్శించారు. రిజర్వేషన్ల వ్యవస్థపై మోడీకి అవగాహన లేక కావాలనే అసత్య ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం వర్గాలకు 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 4% రిజర్వేషన్లు అమలు చేసిందని ఆయన గుర్తు చేశారు. మెజారిటీ కమ్యూనిటీని తప్పుదోవ పట్టించేందుకు ప్రధాని చేస్తున్న ప్రయత్నంపై షబ్బీర్ అలీ విస్మయం వ్యక్తం చేశారు. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ)లో 'ఈ' అనే కొత్త కేటగిరీని సృష్టించి ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించామని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, బీసీలకు 25 శాతంగా ఉన్న 46 శాతం కోటాను ఈ అదనంగా మార్చలేదు. అయితే, ఇది సుప్రీంకోర్టు విధించిన ఎస్సీలకు రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్‌ను అధిగమించినందున, హైకోర్టు కోటాను చెల్లుబాటు కాకుండా చేసింది. తదనంతరం, కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు రిజర్వేషన్లను 4 శాతానికి తగ్గించి కొత్త చట్టాన్ని రూపొందించింది. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కేవలం మతం ప్రాతిపదికన కాదని షబ్బీర్ అలీ ఎత్తిచూపారు. బదులుగా, వెనుకబడిన తరగతుల కమిషన్‌చే గుర్తించబడిన ముస్లింలలో ఆర్థికంగా మరియు సామాజికంగా వెనుకబడిన 14 కులాలను ఇది కలిగి ఉంది.

# కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తుంది

### నిజామాబాద్ జిల్లాలో బీజేపీ గెలుపు ఖాయం

### మెజార్టీ కోసం పోటీ చేస్తున్నాం: బీజేపీ ఎంపీ లక్ష్మణ్



**హైదరాబాద్,ఏప్రిల్25 (ప్రజా మంటలు):** కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయం చేస్తుందని బీజేపీ రాజ్యసభ ఎంపీ డా.లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ లో బీజేపీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో బీజేపీ గెలుపు ఖాయం.. మెజార్టీ కోసం పోటీ చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీ మేరకు పసుపు బోర్డు సాధించి మాట నిలబెట్టుకుంటు న్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం ల ఓట్ల కోసం మైనారిటీ జపం చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలకు ఉద్యోగాల్లో 15శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ చెప్పింది నిజం కాదా? అని ప్రశ్నించారు. మోడీ వాస్తవం మాట్లాడుతుంటే.. రాజకీయంగా ఎదురు దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తుందన్నారు. మోడీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటే కాంగ్రెస్ సహించ లేక కర్ణాటకలో ముస్లింలను బీసీలో చేరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత కు బెయిల్ ఎందుకు ఇవ్వరు అని మాజీ సీఎం న్యాయ స్థానాలను ప్రశ్నించడం అంటే ఎంత నిరాశలో ఉన్నారో అర్థం చేసుకోవాలన్నారు.ఇక ఆయన బిడ్డపై ప్రేమతో బీజేపీపై నిందలు వేయాలని చూస్తున్నారని, కేసుతో సంబంధం ఉన్నవారు లొంగిపోయి నిజాలు బయట పెడుతుండటం ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. అంతే కాకుండా.. కేసీఆర్ మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనని, పార్టీ ఫిరాయింపులను హోల్‌సేల్‌గా ప్రోత్సహించారని, మంత్రి పదవులు దిగజారి రాజకీయం చేశారని మండిపడ్డారు. బీజేపీ ఏ ప్రభుత్వాన్ని పడగొట్టదని, బీజేపీకి ఎలా సాధ్యమని అన్నారు. ఇక.. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా 8 సీట్లతో అధికారంలోకి రావడానికి బీజేపీయే అధికారంలో ఉంది. అంతేకాకుండా.. పైగా బీఆర్ఎస్‌కు 17 స్థానాల్లో డిపాజిట్లు దక్కితే ఆకాశమే హద్దు అని, ఒక్క సీటు కూడా గెలిచే అవకాశం లేదన్నారు. అన్ని పార్టీల కంటే బీజేపీయే ఎక్కువగా గెలుస్తోందని తెలిపారు. సికింద్రాబాద్‌లో తమదే గెలుపు ఖాయమని లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.. మెజారిటీ కోసం ప్రయత్నిస్తున్నారని అన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com